VISALAANDHRA, VIJAYAWADA-4 Phone 346

* * * Regd No. H. 203

విశాలాంధ్ర

నంపుటి 15 సంచిక 55] విజయవాడ • 28-5-1965 శుక్రవారం [6 పేజీలు 8 పై.

టెరిలిన్, డెకరాన్, వూలన్, కంచి, ధర్మవరం, పెనారస్
పట్టుచీరలకు
మాజేటి రామమోహన్‌రావు
మెయిన్ బజార్ విజయవాడ-1 ఫోన్ 3522

బీహార్‌లో జనపనార ఉత్పత్తి అభివృద్ధికి 3.2 కోట్ల వ్యయంతో పథకం

పాట్నా, మే 27

బీహార్‌లోని పూర్ణియా, సర్సా జిల్లాలలోని 4 లక్షల ఎకరాలలో జనుము పంటను అభివృద్ధి చేయడానికి 3.2 కోట్ల వ్యయంతో ప్రభుత్వం ఒక పథకాన్ని రూపొందించింది. ఈ పథకంవల్ల 8 లక్షల బేళ్ళ జనపనార, 66 లక్షల మణుగుల ధాన్యం అదనంగా పండుతుంది.

దేశంలోని అన్ని ముఖ్య నగరాల్లో నెహ్రూ ప్రథమవర్ధంతి ఉత్సవాలు

శాంతివనంలో నెహ్రూ సమాధివద్ద రాష్ట్రపతి, ప్రధాని, మంత్రులు, వేలాది ప్రజల శ్రద్ధాంజలి

రొడీషియా ప్రభుత్వ దమనకాండకు నిరసన

ఐరాస వలస వ్యవహారాల కమిటీ తీర్మానం

ఐక్యరాజ్య సమితి, మే 26

శాంతి, భద్రతలరక్షణదట్టంపేర స్వేతజాతి సైన్యాలచే ప్రభుత్వం జరుపుతున్న దమనకాండ నుండి రొడీషియా ప్రజల ప్రాణాలను కాపాడ వలసిందిగా ఐ. రా. స. వలస వ్యవహారాల వ్యతిరేక శాఖ మిటీ నేడు బ్రిటన్‌కు విజ్ఞప్తి చేసింది.

రొడీషియాలోని రాజకీయ ఖైదీలందరినీ విడుదల చేయవలసిందిగా కూడా కోరింది.

కమిటీ సభ్యులందరూ ఈ నిర్ణయాలకు తమ ఆమోదాన్ని తెలిపారు. ఆస్ట్రేలియా, అమెరికాలు ఓటింగ్ సమయంలో గైర్‌హాజరయ్యాయి. బ్రిటన్ ప్రతినిధి ఈ రోజు అసెంబ్లీ సమావేశానికి రాలేదు.

ఈ రోజుల్లో ఆసియా - ఆఫ్రికా దేశాల, సోషలిస్టు దేశాల ప్రతినిధుల తీవ్ర విమర్శలకు బ్రిటన్ గురయ్యింది.

రొడీషియా జాతీయ ఉద్యమ నాయకుడు జోకరు కమిటీ ముందు వాగ్మూలంయిస్తూ చేసిన ప్రకటనలోని సత్యాసత్యాలను గురించి బ్రిటన్ ప్రతినిధి ప్రాన్సిస్‌ల్రాన్ ప్రశ్నించేవరకీ. కమిటీ సమావేశం జరుగుతున్న హాలు బయటనుండి "ద్రోహి" 'బయటికి పో" అనే నినాదాలు వినవచ్చాయి.

ప్రభుత్వ నిషేధ ఉత్తర్వులకు లోనవుతున్న రొడీషియా జాతీయులను కలుసు కోవడానికి ప్రత్యేక ఉపసంఘాన్ని నియమించాలని [illegible] ప్రతిపాదించాడు.

మరణశిక్షలు విధించబడి, జైళ్ళలో మగ్గుతున్న 24 గురు రొడీషియా విముక్తి ఉద్యమ నాయకుల విడుదలను డిమాండ్ చేయాలని జవరీకోట్టు శ్రీరింది.

ఈ రెండు తీర్మానాలనూ కమిటీ వరికి లిస్తుంది.

ఇంబర్ట్‌కు ప్రోత్సాహం యిచ్చినమాట నిజమేనని డీన్ రస్క్

వాషింగ్టన్, మే 27

సైనిక వరిపాలనను నెలకొల్పవలసిందిగా డొమినికాలో ఇంబర్ట్‌నుఅమెరికాప్రోత్సహించిన మాట వాస్తవమేనని అమెరికా విదేశాంగ మంత్రి డీన్‌రస్క్ నేడిక్కడొక పత్రికా గోష్ఠిలో అంగీకరించారు.

ఇందుకు అమెరికా ప్రోత్సాహం, అండదండలున్నాయని, ప్రవేదాపికంతటికీ తెలిసినా, అమెరికా తటస్థంగా అంగీకరించడం ఇదే ప్రథమం.

డొమినికన్‌లో ఉద్రిక్తతకు కారణం విదేశీ జోక్యమేనని ఫ్రాన్స్‌పరుత్వంచేసిన ప్రకటనను డీన్‌రస్క్ దృష్టికి తీసుకురాగా, డొమినికన్ రిపబ్లిక్ వ్యవహారాలను అమెరికా రాయబార వంపు చూస్తున్నదన్న సంగతి విన్నారు. ఫ్రాన్స్ ప్రభుత్వం గమనించడం మంచిదని అన్నారు. ఈ విషయంలో ఫ్రెంచి ప్రభుత్వానికి ఎటువంటి అయ్యత లేదని అన్నారు.

శాస్త్రి, అయూబ్‌లకు జపాన్ ప్రధాన మంత్రి సాటో సందేశం

టోకియో, మే 26

ఉభయులు శాంతియుత పరిష్కారం ద్వారా కాశ్మీర్ ప్రాంత వివాదాన్ని పరిష్కరించ కొనాలనే తాను ఆశిస్తున్నానని భారత ప్రధాన మంత్రి శాస్త్రికీ, పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్‌కు జపాన్ ప్రధానమంత్రి ఇసాకో సాటో సందేశాలను పంపించారు.

ఈ విషయం అధికార ప్రతినిధి ఒకరు నేడిక్కడ తెలియజేశారు.

ప్రపంచ శాంతికి నెహ్రూ చేసిన కృషి సోవియట్ రాయబార కార్యాలయ దౌత్యోద్యోగి జోహార్లు

న్యూఢిల్లీ, మే 26

మానవాళి శాంతిని, అభివృద్ధిని ఆకాంక్షించే సోవియట్ ప్రజల, ప్రపంచ ప్రజల హృదయాలలో జవహర్‌లాల్ నెహ్రూ దివ్యస్మృతి, చిరకాలం నిలిచివుండగలదని భారత దేశంలోని సోవియట్ యూనియన్ రాయబార కార్యాలయ దౌత్యోద్యోగి ఏ. ఏ. రొడియనోవ్ "సోవియట్ రివ్యూ"లో ఒక వ్యాసం వ్రాస్తూ, స్వర్గీయ నెహ్రూకు జోహార్లు అర్పించాడు.

నెహ్రూ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఈ రివ్యూను సోవియట్ రాయబార కార్యాలయం రేపు ఇక్కడ విడుదలచేస్తుంది.

జవహర్‌లాల్ నెహ్రూ ప్రముఖ రాజకీయవేత్త, దేశభక్తుడు, శాంతి ఉద్యమనాయకుడు అనిరొడియనోవ్ తనవ్యాసంలో ఢిల్లీలో నెహ్రూను అభివర్ణించాడు. భారత-సోవియట్ యూనియన్‌ల స్నేహ సహకారాలు పటు విధాలుగా పెంపొందేందుకు నెహ్రూ చేసిన కృషిని అందున వేయడం కష్టమని ఆయన అన్నాడు.

భారత-సోవియదేశాల స్నేహానికి, విశ్వ మానవశాంతి ఆదర్శాల విజయానికి ఎనలేని కృషిచేసిన మహత్తర రాజకీయవేత్తగా సోవియట్‌ప్రజలు నెహ్రూను చిరకాలం స్మరించుకొనగలరని ఆయన పేర్కొన్నాడు.

కలకత్తాలో బౌద్ధ మతోత్సవం

నెహ్రూ ప్రథమవర్ధంతి సందర్భంగా

కలకత్తా, మే 26

స్వర్గీయ జవహర్‌లాల్ నెహ్రూ స్మృతికి శ్రద్ధాంజలి ఘటించేందుకుగాను నెహ్రూ ప్రథమవర్ధంతి సందర్భంగా భారతమహాబోధి సొసైటీవారు రేపు ఇక్కడ ఒక ప్రత్యేక మతోత్సవంఏర్పాటుజేశారు. దీనికి 11 దేశాల నుంచి బౌద్ధభిక్షువులు హాజరవుతున్నారు.

నెహ్రూ ఆశయాలను అమలుజరపాలని హైద్రాబాద్ సభలో శ్రీ పిల్లలమర్రి ప్రసంగం

న్యూఢిల్లీ, మే 27

దేశమంతటా నేడు నెహ్రూ ప్రథమ వర్ధంతి ఉత్సవాలు జరిగాయి. ఢిల్లీలో నెహ్రూ సమాధిపై రాష్ట్రపతి రాధాకృష్ణన్, ప్రధాని శాస్త్రి తదితర కేబినెట్ మంత్రులు పుష్పగుచ్ఛాలుంచారు వేలాది ప్రజలు నెహ్రూ సమాధిని దర్శించి తమ జోహార్లు అర్పించారు

హైద్రాబాద్, పాట్నా, భువనేశ్వర్ తదితర రాజధాని నగరాలలోనూ, విజయవాడ తదితర పట్టణాలలోనూ, నెహ్రూ స్మారక సంఘాల ఆధ్వర్యాన సభలు జరిగాయి. వేలాది ప్రజలు ఈ సభలలో పాల్గొన్నారు. నెహ్రూ వ్యక్తిత్వం పలువురు వక్తలు తమ శ్రద్ధాంజలి ఘటించారు.

హైద్రాబాద్ సభలో, శాసనసభ ప్రతిపక్ష నాయకులు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు ప్రసంగిస్తూ నెహ్రూ ఆశయాల అమలుకు కృషి చేయటమే ఆయనకు నిజమైన స్మారక చిహ్నమని అన్నారు.

అనేక విదేశీ దౌత్య కార్యాలయాల తరపున నెహ్రూ సమాధిపై పుష్పగుచ్ఛాలను ఉంచారు పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ రామ్ కిషన్ కూడా నెహ్రూ సమాధిపై పుష్పగుచ్ఛం ఉంచిన వారిలో ఉన్నారు.

రాష్ట్రపతి రాధాకృష్ణన్, ప్రధాని శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి, మంత్రివర్గ సభ్యులు, వేలాది ఢిల్లీ పౌరులు నేడుదయం శాంతివనంలోని పండిత నెహ్రూ సమాధిమీద పుష్పగుచ్ఛాలను సమర్పించి జోహార్లు అర్పించారు.

నేటికి పండిత నెహ్రూ మరణించి పరిస్థితి సంవత్సరం అయింది. సూర్యోదయం అవుతున్న వేళ జపతీన్‌మూర్తి భవనానికి శ్రీ నెహ్రూ కుటుంబ సభ్యులు, మిత్రులు అభిమానులు వచ్చారు. ప్రశాంతవాతావరణంలో సంస్మరణ కార్యక్రమం కొనసాగింది.

స్వాతంత్ర్యం లభించాక జవహర్‌లాల్‌నెహ్రూ శ్రీ నెహ్రూ తీన్ మూర్తిభవనంలోనే నివసించి అక్కడే చనిపోయారు.

ప్రథమంగా గీత నుంచీ, ఇతర పవిత్ర గ్రంథాలనుంచీ కొంత కొంతభాగం పఠించారు. తరువాత శ్రీమతి ఎం. ఎస్. సుబ్బులక్ష్మి ఒక గంటసేపు ప్రార్థనాగీతాలు పాడారు

శాంతివనం వద్ద రాష్ట్రపతి రాధాకృష్ణ పాదరక్షలు లేకుండా పండిత నెహ్రూ చితిప్రదేశం వరకూ నడచివెళ్లి అక్కడ పూలమాల విసిరేసి, చేతులు జోడించి, తలవంచి నమస్కరించారు.

తర్వాత భూ, నౌకా, వైమానికసైన్యాలకు చెందినవారు సాయుధ వందనం చేశారు.

ఇంతకుముందు శ్రీ అట్టంతాను పిళ్ళై రాష్ట్ర నెహ్రూస్మారకనిధికి[illegible]రంభోత్సవంజరిపారు నెహ్రూ స్మారక నిధికి ఆయన ఒక వెయ్యి రూపాయలు విరాళ మిచ్చారు.

ముఖ్యమంత్రి శ్రీ కాడు బ్రహ్మానందరెడ్డి ప్రసంగిస్తూ నెహ్రూకు ఆంధ్రులపట్ల ఒక ప్రత్యేకమైన ఆదరణ కలదని, రాష్ట్ర సౌభాగ్యానికి మార్గదర్శకులైన అనేక పథకాలు ప్రారంభించడానికి ఆయన ప్రేమే కారణమని అన్నారు.

శాసనసభ ప్రతిపక్ష నాయకులు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు ప్రసంగిస్తూ ఇలా అన్నారు:

"నెహ్రూ నవభారత నిర్మాత అదే ఆయన కళ్ళుగొప్ప స్మారక చిహ్నాలు. మనం నిర్మించే ఇతర స్మారక చిహ్నాలన్నీ కేవలం పోతా పోతే పోతే చాలా స్వల్పమైనవి. నెహ్రూ పట్ల మేమభిమానాలు గల వారందరూ చేయవలసిన పనిఒకటే. పోయినదాన్ని గురించి, తదితర విషయాలపై నెహ్రూచెప్పిన మాటలను ఆదరణలో పెట్టడమే మన కర్తవ్యం" అన్నారు.

భువనేశ్వర్‌లో

భువనేశ్వర్ పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్‌లో చేరిన వేలాది ఒరిస్సా పౌరులు నేడు నెహ్రూ స్మృతికి శ్రద్ధాంజలి ఘటించారు. నెహ్రూ ఆస్థికలున్న పాత్రను మైదానంలో ఏర్పాటు చేసిన వేదికపై వుంచారు. వేదిక వెనుక నిలువెత్తు నెహ్రూ చిత్రపటాన్ని అమర్చారు.

పాట్నాలో

సదాకత్ ఆశ్రమం నుండి నేడుదయం యిక్కడ కాంగ్రెస్, వేదాక్ వాలంటీర్లు పైకిల్ ఊరేగింపు జరిపారు.

పాట్నా నగర ప్రధాన వీధులగుండా ఊరేగింపు జరిగింది.

పాట్నాసచివాలయం ముందు జరిగిన సభలో బీహార్ కాంగ్రెస్ సోషలిస్టు పోరం కన్వీనర్ శ్రీ జె. యస్. చౌదరి, పాట్నా పట్టణ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి ఆర్. యస్. సింగ్, తదితరులు ప్రసంగించారు.

విరామ మెరుగని వీరుడు

కేరళ గవర్నరు శ్రీ ఏ. ఏ. జైన్ పండిత నెహ్రూ జయంతి సందర్భంగా త్రివేంద్రం రేడియోస్టేషన్ నుంచి పున్నస్కిస్తూ" వీరుడు హర్షాల్ నెహ్రూ విరామమెరుగని వీరప్రయాణి ఆయన ఇనిపోయేంతవరకూ పనిమానలేదు." అన్నారు.

జవహర్‌లాల్ జీవితమునూ, ఆలోచనా ధోరణులనూ ప్రతిపాదించిన అంశాలు మూడున్నాయి. ఆయన ప్రయాణంచేస్తున్న

(మిగతా 2 వ పేజీలో)

హానోయ్‌లో రష్యా చే విమాన విధ్వంసక స్థావరాల ఏర్పాటు?

డీన్ రస్క్ ప్రకటన

వాషింగ్టన్, మే 26

ఉత్తర వియత్నాం రాజధాని హానోయ్ పరిసరాల్లో రష్యన్లు రెండవ విమాన విధ్వంసక స్థావరాన్ని ఏర్పాటు చేసినసూచనలు కానవస్తున్నవని అమెరికా విదేశాంగశాఖమంత్రి డీన్‌రస్క్ నేడిక్కడ ఒక పత్రికా గోష్ఠిలో వెల్లడించారు.

ఉత్తర వియత్నాంలో పలుచోట్ల రష్యన్లు యిలాంటి స్థావరాలు నిర్మిస్తున్నట్లు వస్తున్న వార్తలన్నీ వ్యాఖ్యానించ వలసిందిగా విలేకరులు ఆయన నడిగారు.

ఇలాంటి ఒక స్థావరం నిర్మించబడిందనే విషయాన్ని మా ప్రభుత్వం ఖచ్చితంగా నిర్ధారణగా ప్రకటించింది. అలాంటిదే మరో స్థావరం యిప్పుడు హానోయ్ సమీపంలో నిర్మించబడి వుండవచ్చునని వూహిస్తున్నామని డీన్‌రస్క్ సమాధానం యిచ్చారు.

అలాంటి స్థావరాలు మరేమైనా వున్నవో లేదో తమకు తెలియదని ఆయన అన్నారు.

వీటిని నిర్మించడం ద్వారా సోవియట్ యూనియన్, ఉత్తర వియత్నాం రంగంలోకి పూర్తిగా దిగినట్లే భావించివచ్చా అని ఒక విలేకరి అడగ్గా స్థావరాలను నిర్మించాక వాటిని కాళీగా అట్టిపెట్టరుగదా?" అని ఆయన ఎదురుప్రశ్న వేశారు.

రష్యా, చైనాలకు బెదిరింపు

అగ్నేయాసియాలో వుండటానికీ, దక్షిణ వియత్నాంకు సాయపడటానికీ అమెరికా నిశ్చయించుకొని వున్నది. రష్యాగాని చైనాగాని మాయి వట్టాదలను తక్కువ అంచనా వేయరాదు. అందూ ఆయన అదేశాలను బెదరింపజూపుతున్నారు.

కచ్‌రాన్ వివాదం

కచ్‌రాన్ సరిహద్దు వివాదంలో భారత పాకిస్తాన్‌ల మధ్య సామరస్యం కుదిర్చేటందుకు బ్రిటన్ చేస్తున్న కృషిని తాము హర్షిస్తున్నామని ఆయన చెప్పాడు.

అయితే ఆ ప్రాంతంలో పాకిస్తాన్ అమెరికా యిచ్చిన ఆయుధాలను వినియోగిస్తున్నదనుకూ భారత ప్రభుత్వం పాక్షికంగా లభే చేసిన ఫిర్యాదు గురించి ఆయన పోతు మెదవలేదు.

పాకిస్తాన్‌కు భారత్ అధిక్షేపణ

పాక్ దుండగీడుల చర్యలపై

న్యూఢిల్లీ, మే 26

పాకిస్తాన్ పౌరులు, పరిహద్దు రక్షణ మే 11న రాజస్థాన్‌లోని బార్మర్‌జిల్లాలో రెండు ప్రదేశాలలో అక్రమంగా ప్రవేశించి దుర్మార్గమణనేర దర్యలకు పాల్పడినందుకు భారత ప్రభుత్వం పాకిస్తాన్‌కు నిరసన తెల్పింది.

ఈ ఘటనలను వివరిస్తూ పాక్ పౌరులు అక్రమంగా భారత భూభాగంలో ప్రవేశించి దుండగి చర్యలకు పాల్పడ్డారని స్పష్టం చేస్తూ భారత విదేశాంగ మంత్రిత్వశాఖ మే 24 న పాకిస్తాన్ హైకమిషనర్‌కు తెలిపాలనిపించింది. ఈ దుడగీడు చర్యలకు పాల్పడిన వారిపై తగు చర్యలు గైకొనవలసిందిగా భారత ప్రభుత్వం కోరింది.

ఈ సందర్భంగా భారతీయుల అస్తిపాస్తులకు నష్టం కలిగిందనిదని, వారికి తగినష్ట పరిహారం చెల్లించవలసిందిగా పాక్ ప్రభుత్వాన్ని భారతప్రభుత్వం డిమాండు చేసింది.

మిగతా ప్రపంచంతో కొలంబియా సంబంధాలు 6 గంటలు పాటు బంద్

మెగోటా, మే 27

బొగోటా సెంట్రల్ టెలిఫోన్, టెలిగ్రాఫ్ భవనంవద్ద అత్యంత శక్తివంతమైన రెండు బాంబులు పేలటంతో మిగతా ప్రపంచంతో కొలంబియాకు గల వార్తాసంబంధాలు 6 గంటలపాటు లేకుండా పోయాయి.

దేశంలో అత్యవసర పరిస్థితి ప్రకటించిన తర్వాత ఉద్యోగాల నుండి తొలగింపబడిన అతివాదుల పని యిదయివుండొచ్చని బొగోటా పోలీసులు అంటున్నారు.

విశ్వవిద్యాలయ వరోధనాలయాల నుండి రహస్యాలను తెచ్చి విద్యార్థులు బాంబులు చేస్తున్నట్లు తమకు సమాచారం అందుతున్నదని పోలీసు అధికార్లు అన్నారు.

2 ఓట్ల తేడాతో బ్రతికి బయటపడ్డ విల్సన్ ప్రభుత్వం

లండన్, మే 26

బ్రిటన్ లేబర్ ప్రభుత్వం అతికష్టంతో ఎట్టకేలకు కామన్స్ సభలో 2 ఓట్ల తేడాతో నేడు బ్రతికి బయటపడింది. ఇంత తక్కువ ఓట్లమెజారిటీ నేడు ఈ సమావేశకాలంలో విల్సన్ ప్రభుత్వానికి రాలేదు.

సైనన్స్ బిల్లుపై కామన్స్ సభలో దర్శ జరుగుతుండగా ప్రతిపక్ష సభ్యులు ప్రతిపాదించిన సవరణపై జరిగిన ఓటింగ్‌లో సవరణకు అనుకూలంగా 171, వ్యతిరేకంగా 173 ఓట్లు వచ్చాయి.

కర్గిల్ ప్రాంతంలో ఐ. రా. స సైనిక పరిశీలకులు

న్యూఢిల్లీ, మే 26

ఈ నెల 18 నుండి 19 వరకు భారత - పాక్ దళాల మధ్య జరిగిన సంఘర్షణలను పరిశీలించడానికి భారత సరిహద్దు ప్రాంతంలోని కర్గిల్ అనే చోటుకు ఐరాస సైనిక పరిశీలకులు యీరోజు వెళ్ళారు.

అమెరికా:

పౌరహక్కుల బిల్లుకు సెనేట్ ఆమోదం

వాషింగ్టన్, మే 26

జాతి, రంగు వివక్షత లేకుండా దేశపౌరులందరికీ ఓటుహక్కును గ్యారంటీచేసే బిల్లును అమెరికన్ సెనేటు నేడు ఆమోదించింది.

ఎటువంటి, భయాందోళనలు లేకుండా ప్రతి పౌరుడు తన ఓటు హక్కును వినియోగించుకోవాలనే అమెరికన్ జాతీయ లక్ష్యానికి సెనేట్ నిర్ణయం తిరుగులేని ఉదాహరణ అని జాన్సన్ అభినందించారు.

చరిత్రాత్మకమయిన ఈ బిల్లును సమర్థించిన సభ్యులందరికీ ధన్యవాదాలు తెలుపుతూ జాన్సన్ ప్రకటన చేసారు

స్తోంది.

"1956 నుండి ఏడోరూపంలో ఈ విషయం కామన్‌వెల్త్ ప్రధానులు ముందుకు వస్తున్నా ఇంతవరకు ఎటువంటి అభివృద్ధి పొందిందం జరగలేదు.

ఈ విషయాన్ని వచ్చే కామన్‌వెల్త్ ప్రధానుల సమావేశంలో అత్యవసరసమస్యగా తీసుకరావలసిందిగా 100 మంది కన్సర్వేటివ్ సభ్యులు కామన్స్‌సభలో తీర్మానానికి నోటీసు ఇచ్చారు.

ఈ ప్రతిపాదనను లేబర్ ప్రభుత్వం సూత్రప్రాయంగా ఆమోదించింది. అయితే అమలు జరపటంలో కొన్నిచిక్కులు వస్తాయని విల్సన్ ప్రకటించారు.

సమ్మె విరమణకు బొలీవియా కార్మికుల నిర్ణయం

లాపాజ్, మే 26

తమ స్వాధీనంలో వున్న గనులపై ముట్టడి ప్రయత్నాన్ని సైనికులు వదలుకోవటంతో, గత 10రోజులుగా సమ్మెచేస్తున్న బొలీవియా కార్మికులు నేటినుండి పని ప్రారంభించటం మొదలుపెట్టారు.

విశ్వ విద్యాలయ ప్రతినిధుల మధ్యవర్తిత్వ ఫలితంగా ఈ ఒప్పందంకుదిరింది, కార్మికుల కోర్కెలను ఇంకాకొన్నింటిని అధికారులు అమోదించవలసివుంది.

సుప్రీం కామన్‌వెల్త్ కోర్టు ఏర్పాటుయత్నం

లండన్, మే 26

కామన్‌వెల్త్ దేశాల మధ్య వచ్చే వివాదాలపై తీర్పు యివ్వగల సుప్రీం కామన్‌వెల్త్ కోర్టు ఏర్పాటుకు సంబంధించిన పథకాన్ని పునరుద్ధరణకు బ్రిటన్ పూనుకోవచ్చునని తెలుస్తోంది.

దక్షిణ వియత్నామ్‌కు అమెరికా ఆహార పదార్థాల ఎగుమతి

వాషింగ్టన్, మే 26

దక్షిణ వియత్నాంకు 6,880,000 డాలర్లు విలువగల ఆహార ధాన్యాలను అమెరికా సప్లయిచేస్తుందని అమెరికా ఆహారశాఖ ప్రకటించింది.

అమెరికా వంపే ఆహారపదార్థాలలో బియ్యం, దర్వాపాలు పుంటాయి. వీటిని దక్షిణ వియత్నాంలోని అమెరికా సైనికులకు, అధికార్లకు వినియోగించుతారు.

దేశంలో సాంకేతిక విద్యావిభృద్ధికి అధిక అవకాశాలు కల్పించవలసిన అవసరాన్ని గురించి కాశ్మీర్‌లో ముఖ్యమంత్రి శ్రీ జి. యం. సాదిక్ ఉద్ఘాటించారు.

నెహ్రూ ఆశయాల సాధనే ఆయనకు ఉత్తమ స్మృతి చిహ్నం

రాష్ట్రపతి రాధాకృష్ణ ఉద్బోధ

న్యూఢిల్లీ, మే 26

విశ్వశాంతి, యింటా-బైటా సాంఘిక న్యాయం స్వాతంత్ర్యం అనే లక్ష్యాల సాధన కోసం ఆయన తన జీవిత కాలంలో ప్రారంభించి, అసంపూర్తిగా విడిచిన కృషిని కొనసాగించడమే మనకర్తవ్యం. ఆయనకు శ్రద్ధాంజలి ఘటించే ఉత్తమమార్గం అదే అని రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణ రేపు జరుగనున్న నెహ్రూ ప్రథమ వర్ధంతి సందర్భంగా దేశ ప్రజలకు ఉద్బోధించారు.

రాష్ట్రపతి ప్రసంగం యీరోజు రాత్రి ఆల్ ఆకాశవాణి ఢిల్లీ కేంద్రంనుండిప్రసారం చేయబడింది.

"ఆయన తన అమూల్యమైన జీవితాన్ని అశేషమైన ప్రతిభా స్ఫూర్తినీ మానవజాతి శ్రేయస్సాధనకోసం ధారపోశారు.

"ఆయన తన జీవిత కాలంలో జాతీయ, అంతర్జాతీయ సర్వరంగాల కార్యకలాపాలలోనూ పాల్గొన్నారు, అత్యున్నతమైన నైతిక ప్రమాణాలను కాపాడుకుంటూ ఆయన అవిశ్రాంత పౌర వ్యవహారాల్లోనూ పాల్గొన్నారు. బాహ్యంగా ఆయన యీ నాడు మన మధ్యలేడు. అయినా ఆయన సృష్టించిన ఆ మహత్తరమైన విలువలు ఉజ్జ్వలంగా మన ముందు ప్రకాశిస్తూనే వున్నాయి.

"ఆయన అత్యున్నతమైన ఆత్మిక విలువలు గల వ్యక్తి. అయినా ఆయన ఏ ఒక్క మతాన్నో పట్టుకు ప్రేలాడే సంకుచిత స్వభావం గలవాడు కాడు.

"మతాన్ని అనుసరించడం అంటే వాస్తవ జీవితాన్నుంచి దూరంగా పారిపోవటంకాదు.

"ఛాదస భావాల శాంతిపత్యాన్నుండి బైటపడటం యెంతైనా అవసరం.

"ఇంటా బైటా మనం శత్రువులు నెదుర్కొంటున్న యీ తరుణంలో మనం జాతీయ సమైక్యతనూ క్రమశిక్షణనూఅలవర్చుకోవాలి.

"పార్లమెంటరీ వ్యవస్థ మా సంస్థలనూ నెహ్రూ ఎంతో అభిమానించేవారు. జాతీ, ప్రజాస్వామ్యాన్ని, అల్లరి మూకల రాజ్యంగా మార్చివేయజూచే వాదాలదరను ఆయనసహించే వాడికాదు. ప్రజాస్వామిక వ్యవస్థను రక్షించుకోవడం పట్టి అంగబలంలో సాధ్యపడే విప్లవం కాదు. మన హృదయాలనే అ వ్యవస్థకు అంకితం చేయాలి.

"నెహ్రూ గొప్ప శాంతివాది. ఆయన యుద్ధాన్ని ద్వేషించాడు. యుద్ధాలకు మూలమైన వివిధతనం, ద్వేషం-టివలగుణాలనుఅయిన ద్వేషించాడు. అణు యుద్ధం మానవజాతికి ఎలాంటి వినాశనను తెచ్చిపెట్టగలదో ఆయన అవగతం చేసుకున్నాడు. అందుకనే ఆయన అణ్వస్త్రాల నిషేధంకోసం పోరాడాడు.

"స్వర్గీయ నెహ్రూను సంస్మరించుకొనే యీ రోజున మనమంతా మానవజాతి యావత్తూ ఒకటేనని గుర్తుచేసుకోవాలి. మానవ జాతివట్ల మనలో ప్రతి ఒక్కరమూ మన విధిని నిర్వర్తించాలి. అందుకు ఎన్ని త్యాగాలు చేయవలసి వచ్చినా వెనుకంజ వేయరాదు."

బీహార్‌లో ఆహార విషమ పరిస్థితి

త్వరలో సరకు దిగుమతులు లేకపోతే కరువు ప్రమాదం

పాట్నా, మే 26

బీహార్‌లో ఆహార విప్లవ కొరత ఏర్పడింది. ఈ నెల 24 వేదినాటికి 70 వేల టన్నుల లోపు గోధుమలు, 16 వేల టన్నుల బియ్యం మాత్రం కేంద్రప్రభుత్వ గిడ్డంగులలో వున్నాయని అధికార ప్రకటన తెలుపుతోంది.

ఇతర రాష్ట్రాలనుండి వస్తున్న ఆహార ధాన్యాలు ఇంకా - ఇక్కడికి చేరుకోలేదు.

వారానికి ఒకసారికాక 15 రోజుల కొకసారా చొప్పున కొన్ని దుకాణాల ద్వారా ఆహార ధాన్యాల పంపిణీ చేయవలసిందని పట్నాయక్ జిల్లా అధికార్లకు ఆ దేశాలు యిచ్చింది. అయితే పకాలంలో ఇతర రాష్ట్రాలనుండి దిగుమతులు రాకపోతే రాష్ట్ర ప్రజల కడుపు పరిస్థితిని ఎదుర్కొనక తప్పదు.

చైనాకు ధాన్యపు దొంగరవాణా

బీహార్ రాష్ట్రమంత్రి వెల్లడి

కలకత్తా, మే 26

బీహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలనుండి నేపాల్ గుండా చైనాకు పెద్దమొత్తాల్లో ఆహార ధాన్యాల దొంగరవాణా సాగుతున్నదని, ముఖ్యంగా ఎక్కువమొత్తాల్లో బియ్యం ఈ విధంగా దొంగతనంగా రవాణా చేయబడుతున్నాయని, నీటి పారుదల, విద్యుత్శక్తి శాఖా రాష్ట్ర మంత్రి శ్రీ మహేశ్ ప్రసాద్‌సింగ్ నేటిరాత్రి ఇక్కడ అన్నారు.

ఈ దొంగ ధాన్య రవాణాను అరికట్టేందుకు బీహార్‌లో దొంగ రవాణా నిరోధక నిబ్బంధి ఏర్పాటుచేయటం జరిగిందని శ్రీ మహేశ్ ప్రసాద్‌సింగ్ ఢిల్లీ పెట్టా నేడు పాలం విమానాశ్రయంలో పత్రికా విలేకరులకు చెప్పారు.

విజయవాడలో ఉష్ణోగ్రత

విజయవాడ, మే 27

నేడు విజయవాడలో 110° ఫారన్‌హీటు డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత వున్నది.

శ్రీ జకీర్ హుస్సేన్ రియాద్ నుంచి జిడ్డాకు పయనం

మెక్కా, మదీనాల సందర్శనకై

రియాద్, మే 26

సౌదీఅరేబియాలో ప్రస్తుతం పర్యటనజరుపుతున్న భారత ఉపరాష్ట్రపతి శ్రీ జకీర్ హుస్సేన్ నేటి ఉదయం ఇక్కడినుంచి బయల్దేరి జిడ్డాకు వెళ్ళారు. ఆయన అక్కడినుంచి పవిత్ర యాత్రా స్థలాలైన మెక్కా, మదీనానగరాలకు వెళతారు.

శ్రీ జకీర్‌హుస్సేన్ నిన్న దరియాబద్ద గల వాణిజ్యతక ప్రసిద్ధి చెందిన ఒక ప్రదేశాన్ని సందర్శించారు.

విశాలాంధ్ర

రైల్వే మండలం

సికింద్రాబాద్ కేంద్రంగా కొత్త రైల్వే మండలం ఏర్పాటు, మొదలు అనుకున్న విధంగా, నిర్ణీత కాలానికి జరుగుతుందా అనే అనుమానం కలుగుతున్నది.

గతచిన ఏప్రిల్‌లో ఈ రైల్వే మండలంప్రారంభం కావలసింది. కాని అవసరమైన ప్రాథమిక ఏర్పాట్లు జరగలేదనే కారణంతో, ప్రారంభోత్సవం అక్టోబరుకు వాయిదా పడ్డది ఇప్పుడుమరొకవార్తవినవస్తున్నది రైల్వే కార్యాలయాల నిర్మాణానికి అవసరమైన స్థలసేకరణ. నీటినష్టయి మొదలైన విషయాలలో రాష్ట్రప్రభుత్వం సకాలంలో పనులు జరిపించటంలేదని, కనుక మరో సంవత్సరం ఈ వ్యవహారం వాయిదా పడవచ్చునని రైల్వే అధికారుల ఆరోపణ ఈ ఆరోపణ నిజంకాదని... ఈ ఆలస్యం ఎందుకు జరుగుతున్నదో పరిశీలించేందుకుగాను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కాను ఆదేశించానని ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి అంటున్నారు

రైల్వేశాఖ, రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధుల సమావేశం త్వరలో ఏర్పాటు చేయనున్నట్టు కూడా ముఖ్యమంత్రి తెలియజేశారు.

ఈ రైల్వే మండలం ఏర్పాటుకు అడినుండి విఘ్నాలే ఎదురౌతున్నాయి.

ఆంధ్ర రాజధాని హైద్రాబాదును రాష్ట్రంలోని వివిధ కేంద్రాలతో కలుపుతూ, రైల్వే మార్గాలు ఏర్పాటై, రైళ్ళ రాకపోకల వేళలు ప్రజలఅవసరాల కనుగుణంగా ఉండాలనే సహజసిద్ధమైన కోర్కె, ప్రత్యేక రైల్వేమండలం కావాలనే కోర్కెకు పునాది. ప్రస్తుతం అలా లేని విషయం అనుభవైకవేద్యం.

సమగ్ర రాష్ట్రాభివృద్ధికి పథకాలు రూపొందించుకునేందుకు వీలుగా, ఆంధ్ర ప్రాంతంలోని రైల్వే ప్రాంతమంతా ఈ కొత్త మండలంలో ఉండాలనేది ఈ కోర్కెలో అంతర్భాగం.

ఈ కోర్కెలో ఏదో ప్రాంతీయ దురభిమానం ఉన్నదనే పాకులాడేంద్రం ఇందుకు అడ్డు తగిలింది చివరకు ఎంతో కాలం ఆంజోళన చేయగా, వాల్తేరు, గుంతకల్లు, డివిజన్లను మినహాయించి, సికింద్రాబాద్, విజయవాడ, షోలాపూర్, హుబ్లీ డివిజన్లతో రైల్వే మండలం ఏర్పాటుమాత్రం సమ్మతించింది.

పోనీ ఈరూపంలోనైనా ఒక రైల్వే మండలం ఏర్పడుతుందేమో అనుకుంటే, అందుకూ అనేక ఆటంకాలు ఎదురౌతున్నాయి. దేవుడు వరమిచ్చినా పూజారి వరమివ్వడన్నట్లు, కేంద్ర ప్రభుత్వం సమ్మతించినా, ఆ నిర్ణయాన్ని అమలు జరపవలసిన రైల్వేశాఖ అధికారులు, ఏవో కారణాలతో జాప్యం చేస్తున్నారు. కొత్త మండలం ఏర్పాటుకు అవసరమైన ప్రాథమిక చర్యలు కూడా రైల్వేశాఖ ఇంతవరకు తీసుకోలేదని తెలుస్తున్నది.

ఈ విధమైనరెడ్‌టేపిజం ప్రభుత్వశాఖలలో దీర్ఘించుకుపోయింది. మంత్రివర్గ స్థాయిలో జరిగిన నిర్ణయాన్ని సైతం సంవత్సరాల తరబడి అమలు జరపకుండాఆడుకొట్టగల "విపులులు" ప్రభుత్వ శాఖలలో ఉన్నారు అతి అరుక్షణంలో ఏవో సాంకేతిక ఇబ్బందులను చూపి, మొత్తం నిర్ణయాన్ని వాయిదా వేయించిన ఘటనలూ ఉన్నాయి.

ఆంధ్రప్రదేశ్ విషయంలో ఇది మరీ కొట్టవచ్చినట్లు కనపడుతున్నది

అనేక పరిశ్రమలు ఆంధ్రకు ఇవిగో ఇస్తున్నామని కేంద్ర మంత్రులు వాగ్దానం చేయటం, తీరా కాలం గడచిన పిమ్మట ఆ వాగ్దానాలు గాలితెగిరి పోవటం మనం చూశాం

కొన్ని సందర్భాలలో రావలసిన దాంట్లో సగంమాత్రమే ఆంధ్రకు ఇచ్చి, మిగతా సగం మరొక రాష్ట్రానికి దక్కిన ఉదంతాలూ ఉన్నాయి. హైద్రాబాదు భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీఏర్పాటుకుఅంతాన్నిర్ణయమైన తర్వాత, అమలుక్షణంలో బొంబాయి నగర్ల విభాగాన్ని తిరుమల పల్లికి తరలించిన ఉదంతాన్ని ఆంధ్ర ప్రజలు మరచిపోలేరు.

అలాంటి మోసమే కొత్త రైల్వే మండలం ఏర్పాటు విషయంలోనూ జరుగుతున్నట్లు తోస్తున్నది.

ప్రస్తుతానికి కాకపోయినా, కొలక్రమేణా గుంతకల్లు డివిజన్‌ను కొత్త రైల్వే మండలంలో చేర్చటం సాధ్యమని బ్రహ్మానందరెడ్డిగారు అంటున్నారు. అలా అంటూనే "మండలం తుదిరూపం రైల్వేశాఖ పరిపాలనా సౌలభ్యంపై ఆధారపడి ఉంటుంది" అనికూడా వారు తెలియజేశారు

పరిపాలనా సౌలభ్యం పేరు చెప్పి నిర్ణయాలను తారుమారు చేయటం, ఆంధ్రప్రజల న్యాయమైన కోర్కెలను తిరస్కరించటం కేంద్రానికి అలవాటైంది

అట్టి ప్రమాదమే తిరిగి రైల్వే మండలాన్ని కూడా ఎదుర్కొంటున్నదృష్ట్యా, ప్రజలు, ప్రభుత్వం ఏమరపాటు వహించక, ఈ మండలం నిర్మాణానికై చర్యలు ఎక్కడ ఏ దశలో జరుగుతున్నాయో జాగ్రత్తగా పరిశీలిస్తూ, అవరోధాలన్నిటినీ అధిగమించటానికి కృషిచేయాలి.

అలా కానిచో, రైల్వే మండలం ఏర్పాటు మొత్తం వాయిదా పడటమో, లేక ఏదో మొక్కుబడిగా ఈ మండలం తయారు కావటమో జరుగవచ్చు.

కడప జిల్లాలో ఐక్య కార్యాచరణ సభలు

కడప, మే 27

కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యాన మే నెల 19వ తేదీన కమలాపురం తాలూకా పాయసంపల్లెలోనూ, 20 వ తేదీన పులివెందులలోనూ, 21 వ తేదీన జమ్మలమడుగులోనూ బహిరంగ సభలు జరిగినవి. పాయసంపల్లె, జమ్మలమడుగు సభలకు పార్లమెంటు సభ్యుడు శ్రీ వై. ఈశ్వరరెడ్డి పులివెందుల సభకు శ్రీ సి. లక్ష్మీరెడ్డి అధ్యక్షత వహించారు. జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీయుతులు గజ్జల మల్లారెడ్డి, యస్. శివరామరెడ్డి, బి. సుబ్బారెడ్డి, పి. చంద్రశేఖరరెడ్డిగార్లు ఉపన్యసించారు.

పాయసంపల్లె సభకు 7000, జమ్మలమడుగు సభకు 6000, పులివెందుల సభకు 2000 మంది ప్రజలు వచ్చారు.

సభల అనంతరం హుసేన్‌వాలా క్యాంపులో గార్ల సాంస్కృతిక ప్రదర్శనలు జరిగినవి.

మానవతా భావాన్ని పెంపొందించుకోవాలి

ఢిల్లీసభలో రాష్ట్రపతి రాధాకృష్ణ ప్రసంగం

న్యూఢిల్లీ, మే 25

మానవజాతి అభివృద్ధి ప్రధానమనీ కుల, మత, వివర్ణాలు అప్రధానములని భారతరాష్ట్రపతి రాధాకృష్ణ అన్నారు. విభిన్న దృక్పథాలలో, అలవాట్లవల్ల, క్రమశిక్షణవల్ల, సంప్రదాయాభివృద్ధి వల్ల, మనం మానవతా భావాన్ని అభివృద్ధి చెయ్యాల్సి వుందని ఆయన అన్నారు.

భారత రెడ్‌క్రాస్‌సంస్థ వెయింట్‌జాన్ అంబులెన్సు సంస్థ సంయుక్త వార్షిక సాధారణ సమావేశంలో ప్రసంగిస్తూ అటువంటి మానవతాభావం కలగనివిషయంలో పరస్పర సంబంధంగల పరస్పర ఆధారముగల ప్రపంచ సత్యులమని మనం అనిపించుకోలేమని శ్రీ రాధాకృష్ణ అన్నారు.

ప్రపంచంలో దరిద్ర ప్రపంచమైన సమైక్యత యీ రోజు సాగిపోతున్నది. ఇటువంటి సమైక్యతను కాపాడడంలోనే మన పాత్రలను జాగ్రత్తగా మలచుకోవాలి. సమస్తమానవజాతినే పరివర్తన గావించేందుకు మనలక్యత అవసరమని నేను ఆకాంక్షిస్తున్నాను. అని శ్రీ రాధాకృష్ణన్ అన్నారు.

దేశాలు యదేచ్ఛగా, స్వీయమానవిక పద్ధతులలో యితర దేశాలతో సంబంధాలు లేకుండా సాగిపోయేరోజులు గతించిపోయాయి ఇప్పుడు ప్రపంచమంతా ఉజ్జ్వల సమైక్యత వలన నడుస్తున్నది." అని శ్రీ రాధాకృష్ణ అన్నారు.వియత్నాంలో డొమినికన్ రిపబ్లిక్‌లో జరుగుతున్న సంఘటనలు అందరికీ ఆందోళన కలిగిస్తున్నాయని మానవత నుండి మనం వేరు పడి పోవడం అసాధ్యం అనిఆయనఅన్నారు

దేశంలోని ప్రతి విద్యార్థికి పాఠశాలలో ప్రథమ చికిత్స శిక్షణ యివ్వాలని ఆయన అన్నారు ప్రతి విద్యార్థికి యీ చికిత్సను తప్పనిసరిగా నేర్చుకోవలసిన అవసరం యేర్పాటు చేసిన మైసూరు రాష్ట్రాన్ని శ్రీ రాధాకృష్ణ అభినందించారు.

పోటీ కమ్యూనిస్టుపార్టీ సభ్యత్వానికి రాజీనామా

కాకినాడ, మే 27

తూర్పు గోదావరిజిల్లా కాకినాడ తాలూకా అమలపుడ్డు గ్రామస్తుడు, తాలూకా రైతుసంఘ కార్యవర్గ సభ్యుడు అయిన శ్రీ వనపల్లి పాపారావుగారు పోటీ కమ్యూనిస్టుపార్టీ సాధారణ సభ్యత్వమునకు రాజీనామా చేశారు మార్క్సిస్టు-లెనినిస్టు సంతకాలు కలిగిన పాపానిని కాదని రాజీనామాకు గల కారణాలు అవసరం వచ్చినపుడు వివరించుతానని ఆయన తెలియజేశారు.

ఫలప్రదమైన మాస్కో చర్చలు

న్యూఢిల్లీ, మే 26

పార్లమెంటు బడ్జెట్టు సమావేశం ముగిసిన తరువాత ఢిల్లీ అధికార వర్గాలలో కొద్దిగా విడ్డురమత్తు యేర్పడింది. తరువాత ప్రధానమంత్రి సోవియట్ పర్యటనతో కొంత సందేహం తలెత్తింది. సోవియట్ నాయకులతో శ్రీ శాస్త్రి సంభాషణలు ఈ కష్టప్రాంత పరిస్థితిని గూడా కొత్త మలపనిందాయి.

పాకిస్తాన్‌కు అనుకూలంగా తయారుచేయబడ్డ బ్రిటిషువారి ప్రతిపాదనలు న్యూఢిల్లీలో కొంత ఆందోళనను, గందరగోళాన్ని కలిగించేశాయి. పాకిస్తాన్‌తో కశ్మీరుత్వం మరింత పెంచే వారి ప్రతిపాదనలు ఆ మాత్రం గందరగోళాన్ని యెందుకు సృష్టించవు? ఇటువంటి ప్రమాద పరిస్థితులలో ఎత్తిచూపులో భారతదేశానికి యిస్తున్న సోవియట్ సహాయసహకారాలకు ఎంతో ప్రాముఖ్యత వుంది.

తటస్థ ప్రణాళికలో భారత దేశానికి, సోవియట్ యిస్తున్న అర్థిక, మరి యితర సహకారాలను గురించి, యీ సహకార స్వభావాలను గురించి మాస్కోనుండి తిరిగి వచ్చిన ప్రణాళికా సంఘ ఉపాధ్యక్షులు అశోక మెహతాద్వారా కొంత వివరించబడింది.

సోవియట్ సహాయంలోని వివిధ రకాల ప్రాతిపదికలు ఉభయదేశాలకు మధ్య ద్వీగుణీకృతం కానున్న వ్యాపారం అనర్థిదాయకంగా వున్నాయి.

ఈ సహకారం పరిమాణంకంటె గుణాత్మకమైనదని గుర్తుంచుకోవలసిన అవసరం వుంది.

భారత-సోవియట్ దేశాల మధ్య అర్థిక సహకారం ఒక కొత్త దశలో పడిందని ఈ సహకారం అంతర్జాతీయ అర్థిక సంబంధాల ద్వారా మరింత బలపడవచ్చునని ప్రణాళికా సంఘ అధికారులే ఒప్పుకుంటున్నారు. మొదట మూడు సంవత్సర ప్రణాళికల ద్వారా భారత దేశం మధ్యంతరాభివృద్ధి దశకు చేరుకున్నదని తెలియచేయబడింది.

భారతదేశ అర్థిక సంబంధాల స్వరూప స్వభావాలలో కొన్ని మార్పులు రావాలి అ మార్పులు వస్తుమార్పిడిరోపు, అంతర్జాతీయ పరిణామాలలోనూ రావాలి. ఈ సంబంధాలలో పరస్పర అవగాహనకు చేరుకున్నారు కాబట్టి మాస్కో చర్చలు సంతృప్తికరంగా వున్నవి. నేర్పుకారిక వ్యాపారాన్ని భారతదేశంలో చేసుకోవడానికి యీ చర్చలు చాలా ఉపయోగపడ్డాయి. ఇటువంటి సంతృప్తికరమైనసంభాషణలు,అవగాహనలులేనందువల్ల పెట్టుబడు దేశాలైన అమెరికాలో వ్యవహారం క్లిష్టతలో పడింది. భారతదేశంలో వివిధ రకమైన పరిశ్రమలను నెలకొల్పడానికి మాస్కో చర్చలు మార్గాన్నిచ్చాయి. తగిన అవసరాలకు, సాంకేతిక సహాయాన్ని సోవియట్‌నుండి లభించేటట్లు చేయడానికి మార్గాన్ని సుగమం చేశాయి. ప్రస్తుతం వున్న పరిశ్రమల ఉత్పత్తిని యెక్కువ చెయ్యాలన్న వుద్దేశ్యంలోను కొత్త పరిశ్రమలను భారత ప్రతినిధివర్గం కోరలేదు.

పరిశ్రమలకు గాకుండా యితరంగా వస్తువులు దేశాల నుండి తెచ్చుకుంటున్నఅన్న జరుపుకు వడ్డీతో సహా తీర్చుకొనవలసిన అవసరం వుంది. మనం సరైన ఎగుమతులను అదేరీతిన పెంపకపోవడమే దీనికికారణం అవుంది.

అటువంటి అవకాశాలను మనం పునరాలోచించుకొంటె యీ అప్పుల బరువు పుడమ దీర్ఘకాలిక ఒప్పందాలను, సంబంధాలను చేసుకోక దేశాలు తమ ప్రణాళికలోను, ఉత్పత్తి కార్యక్రమాలలోనూ యిలాంటి అవకాశాలు తప్పించుకొంటేనే సంబంధాలు స్వతంత్రంగా వుండగలవు. ఇటువంటి సంబంధాలకు స్వతంత్రపార్టీ నాయకులనుండి తగిన అర్థక సహకారం లభించవచ్చు విమర్శలూ రావచ్చు. అయితే ఇటువంటి సంబంధాలు సత్ఫలితాలను యిచ్చేకాలంలో యితర దేశాలతో, మరింత గట్టి సంబంధాలు పెట్టుకోవలసిన అవసరం వుంది. మాస్కోలో మెహతా విజయాన్ని దృష్టి పెట్టుకొని యితర దేశాలతో యిలాంటి విధానమే అవలంబించాలి.

ఇటీవల వారాలలో ప్రభుత్వ విధానం మార్పులో జరుగుతున్నాయి రాజకీయ పార్టీలలోనూ యీ మార్పు కనబడుతున్నది.

అయితే ప్రభుత్వ పార్టీలో వున్న 'సిండికేట్' 'పదవీవ్యామోహం' గుర్తించతగిన విషయాలు, ఈ విషయం కాంగ్రెస్ పార్లమెంటరీ ఎన్నికలలో బయటపడ్డాయి. సిండికేట్ నాయకుల తెరవెనుక భాగోతం అప్పటినుండీ బాగా బయటపడింది.

సిండికేటులో వున్న నాయకత్వం ప్రభుత్వ పార్టీకి బాగా విరాళాలు వసూలుచేసి పెట్టారంటు, ఈ విరాళాలే తమ నాయకత్వ బోరాలలో విజయం సాధిస్తున్నాయి.

అయితే యిటీవల యీ రాజకీయ పెట్టుబడు దారులనుండి విరాళాలు వసూలుచెయ్యడం తగ్గుతూ తయారయ్యింది. తనమీద తన అనుచరుల మీద యీ సిండికేటు నాయకులు పెద్దపెట్టున ఎదుచుకు పడుతున్నారని తన దగ్గర సంచలను దూళగా కొడుతున్నారని చీప్ యిటీవల ఫిర్యాదు చేశారట. అందువల్ల విరాళాలు సిండికేటు నాయకుల మీద తగిన దర్యాప్తు తీసుకోవాలనిగూడా ప్రభుత్వ పార్టీ నాయకత్వంతో చెప్పాడట.

దీనివల్ల పర్యవసాన్నుంచి నాయకులలో వైరుధ్యాలు పెరిగే అవకాశాలున్నాయి వచ్చే సాధారణ ఎన్నికలనాటికి 5 కోట్లరూపాయలను విరాళాలుగా సేకరించాలనిగూడా అతుల్యఘోష్ దర్శనం జరుపుతున్నారు.

న్యూయేజ్, మే 2

స్వీడన్‌లో నెహ్రూ వర్ధంతి

విదేశ దౌత్య ప్రతినిధుల శ్రద్ధాంజలి

స్టాక్‌హోమ్, మే 27

నెహ్రూ ప్రథమవర్ధంతి సందర్భంగా నిన్న రాత్రి ఇక్కడ జరిగిన నెహ్రూ స్మారకసభకు స్వీడన్ ప్రభుత్వ అధికారులు, ఇండోనీషియా, ఇథియోపియా, ఫిన్లాండ్ భారత దేశాల దౌత్య ప్రతినిధులు హాజరై నెహ్రూ దివ్య స్మృతికి శ్రద్ధాంజలి పట్టారు.

స్వీడన్‌లోని భారత రీగ్ ఈ సభను ఏర్పాటు చేసింది.

స్వీడన్ ప్రధానమంత్రి ఎర్లాండర్ ప్రతినిధిగా సభలో పాల్గొన్న రిక్ నెల్సన్‌సభలో మాట్లాడుతూ నెహ్రూ మృతితో భారత దేశ చరిత్రలో ఒక శకం ముగిసిందని అన్నారు. దేశ స్వాతంత్ర్యపోరాటంలో ఆయన విజ్ఞత, సమరస భావాలను కనపర్చారని అంతర్జాతీయ రాజకీయాలలో ఒక ప్రముఖ వ్యక్తిగా వెలగొందారనీ చెప్పారు. ఆయన అమోఘమైన వ్యక్తిత్వం ప్రపంచ ప్రజల గౌరవాన్ని చూరగొన్నదని అన్నారు.

ప్రపంచ యువజన సంస్థ కార్యదర్శి సందేశం

న్యూఢిల్లీ, మే 26

వర్ధంతి అనహర్‌లాల్‌నెహ్రూ జీవితం భారతదేశ యువజనులేగాక ప్రపంచ యువజనులందరినీ ఉత్తేజపరచగలదని, ప్రపంచ యువజన సంస్థ ప్రధాన కార్యదర్శి కార్ల్ అగ్జెర్‌వాలెన్ అభివర్ణించారు.

నెహ్రూ ప్రథమ వర్ధంతి సందర్భంలో ఆయన భారత యువజన కాంగ్రెస్ అధ్యక్షునికి ఒక సందేశం పంపించారు.

ఆ సందేశంలో ఇలా అన్నారు:

"తృతీయ ప్రపంచ యువజన సంస్థ సమావేశం 1953లో ఢిల్లీలో జరిగినప్పుడు,ఆత్మశాంతి నెహ్రూ ఈ సంస్థకు అధ్యక్షులుగా సంహరించారు. ఆయన నేడు మన మధ్య లేరు. కాని వారి ఆశయాలు అనేక తరాల వరకు మనలను ఉత్తేజపరుస్తూనే వుంటాయి ఆయన ఆశయాలు ప్రపంచ శాంతికి, సౌభాగ్యానికి యుద్ధాదులేని ప్రపంచ స్థాపనకు ఆశాజ్యోతిగా వెలుగును ప్రసరిస్తాయి.

నెహ్రూ స్మారకనిధికి విరాళాలకై విజ్ఞప్తి

హైద్రాబాద్, మే 26

నెహ్రూ స్మారకనిధికి ఇష్టా పూర్తిగా ధారాళంగా విరాళాలు నివ్వవలసిందని నేడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ప్రథమంగా ఆంధ్రరాష్ట్రం ఏర్పడడానికి తర్వాత ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడడానికి, రాష్ట్రపురోభివృద్ధికి, నాగార్జున సాగరం, శ్రీశైలం, పోడంపాయువంటి ప్రాజెక్టుల నిర్మాణానికి సహాయ పూర్వులయిన శ్రీ నెహ్రూకు ఆంధ్ర ప్రజలెంతో ఋణపడి వున్నారన్నారు. ముఖ్యమంత్రి.

నెహ్రూకు అరబ్ లీగ్ శ్రద్ధాంజలి

న్యూఢిల్లీ, మే 26

నెహ్రూ ప్రథమ వర్ధంతి సందర్భంగా అరబ్ రాష్ట్రాల లీగ్ నేడిక్కడ నెహ్రూ స్మారక సభను ఏర్పాటు చేసింది.

ఈ సభకు కేంద్ర సమాచార, రేడియో మంత్రి శ్రీ కె. కె. షా అధ్యక్షత వహించారు.

సభలో కేంద్ర మంత్రులు శ్రీమతి ఇందిరాగాంధి, ఇతర కేంద్ర మంత్రులు, వివిధ దేశాల దౌత్య ప్రతినిధులు హాజరయ్యారు.

అరబ్ ప్రజలపట్ల నెహ్రూకు గల ప్రగాఢ ప్రేమను, అరబ్‌సమస్యలపట్ల ఉత్తేజకరమైన ఆయన మద్దతును వక్తలు కొనియాడారు.

భారత్ - అరబ్‌దేశాల ఐక్యత అవసరాన్ని వక్కాణిస్తూ నెహ్రూ గతంలో చేసిన ఒక ప్రసంగాన్ని టేప్ రికార్డర్ ద్వారా సభలో వినిపించారు.

ఈ స్మారకసభలో విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ ప్రసంగిస్తూ, భారత దేశం స్వాతంత్ర్యం సాధించటానికి ముందునాటే అరబ్‌దేశాల స్వాతంత్ర్యోద్యమాలతో జవహర్‌లాల్ నెహ్రూ సమీపాన్ని ప్రకటించారని చెప్పారు.

నెహ్రూ ప్రథమ వర్ధంతి

(1 వ పేజీ తరువాయి)

రైలుప్రయాణాలలో ఆసరర్ డయ్యారు ప్రయాణం చేస్తూ తన ప్రక్కనున్న మరో పైస్యోద్యోగితో బీరాలు పలుకుతూ అమృతసర్ నగరం తన సొంతమయిన పొగిలరి పున్నదనీ, తాను దయతలచి వదలివేసాను గాని, నగరాన్నంతటా తిమ్మీపటలంచేసిపు దేవాదినసీ చెపుకూచే ఆ పెద్దలోనే ప్రయాణం చేస్తూన్న శ్రీ నెహ్రూ వినడం తటస్థపడింది.

రెండోసారి మాస్కోలో ఆయన మాట్లాడుతూ ఇండర్ చేసినప్పుడు పొవాయి హోటలులో వున్నారు. ఆ సమయంలోనే అక్కడ అప్‌మన్ ప్రతినిధివర్గ కూడా మకాం చేసింది. అదికూడా ఆయన మనస్సును ఎక్కువగా కదిలించింది.

మూడోమారన రాయబారెల్లి జిల్లాగ్రామాలలో ఆయన పర్యటించినప్పుడు, భారత ప్రజల దారిద్ర్యం ఆయనకు నగ్న రూపంలో కనపడిన దక్కడనే."

మత తత్వ రాక్షసితో ఆయన అజీవం జరిపిన పోరాటం అసమగ్రంగా మిగిలిపోయిందనీ, దానిని పరిపూర్తి చేయవలసిన కర్తవ్యం ఆయన రాజకీయ వారసులయిన దేశ ప్రజల మీద వున్నదనీ శ్రీ జైన్ అన్నారు.

"శ్రీ నెహ్రూ ఎన్నడేగా పొరపడకు జరిగి వుంటే అది వైదాకోడి సంబంధంవిషయంలోనే, వైదా నెహ్రూ ఆశలను ఎప్పుడు చేసింది." అన్నారు.

సింహళ పత్రికల జోహార్లు

కొలంబో, మే 27

నెహ్రూ ప్రథమ వర్ధంతి సందర్భంలో సింహళ పత్రికలు ఆయన స్మృతికి జోహార్లు అర్పిస్తూ నేడు సంపాదకీయాలు వ్రాశాయి.

"నెహ్రూ ఒక్క భారతజాతికేగాక, మొత్త ప్రపంచానికి చెందిన వ్యక్తి 'డైలీమిర్రర్' వ్రాసింది.

"జాతీయ విముక్తికి, ప్రపంచ శాంతి పాదనకు, పోరాడిన యోధుడు, అణగారిన జాతుల వికాసంకోసం అహింసా కృషిసల్పిన మేటి, 50 కోట్ల జాతిని తీర్చి దిద్దిన రాజనీతిజ్ఞుడు, అంతేకాదు మానవ సౌభ్రాతృత్వంకోసం పని చేయాలనే ఉత్సాహాన్ని భారత జాతికి కలుగజేసిన దమ్ముడు' అని అవతికి సంపాదకీయం పేర్కొన్నది.

డైలీ మిర్రర్ ప్రచురించిన సంపాదకీయ వ్యాసంలో యిలావుంది.

"శాంతి యోధుడు నెహ్రూను ప్రపంచం ఏనాటికీ మర్చిపోదు. సాంఘిక సమానత్వం కోసం తపించిన ధీశాలిగా ఆయనను ప్రపంచ ప్రజలు గుర్తుంచుకుంటారు"

ప్రస్తుతి పత్రికల్లో నెహ్రూ ఉపదేశాలు సింహళానికి వర్తించుకోవాలని ఈ రెండు పత్రికలూ వ్రాశాయి.

'నెహ్రూ భారత జాతిని ఉత్తేజపర్చినట్లుగా, సింహళ నాయకులు సింహళజాతిని ఉత్తేజపర్చడానికి ప్రయత్నించాలి. నెహ్రూ మాదిరిగావారు ఉత్సాహంతో పనిచేయాలి.

విజయవాడ సభలో గాంధీ-నెహ్రూ సిద్ధాంతాలపై చర్చ

విజయవాడ, మే 27

అనహర్‌లాల్ నెహ్రూ ప్రథమ వర్ధంతి సందర్భంలో ఈరోజుఆదివారం స్థానిక కృష్ణా జిల్లా రైస్ అండ్ అయిల్ మిల్కర్సు అసోసియేషన్ హాలులో సభ జరిగింది.

సభకు జిల్లాకలెక్టరు శ్రీ అంజయ్ అధ్యక్షత వహించారు. ఆయన తన ప్రారంభోపన్యాసంలో మహాత్మాగాంధీ నెహ్రూల జీవితతత్వాలను ఇరువురూ శాంతిపథ మహాభారత రామాయణాలని అన్నారు జాతీయ సమైక్యతకు, అంతర్జాతీయ శాంతికి నెహ్రూ చేసిన సేవను ప్రశంసించారు ఆయన నాయకులకు నాయకుడని కొనియాడారు కమ్యూనిస్టు, కడగండ్లు వున్నంతకాలం ప్రపంచంలో స్వాతంత్ర్యం లేకున్న నెహ్రూ సలుపులను గుర్తుకు తెచ్చారు.

కృష్ణాజిల్లా సర్పంచ్ అధ్యక్షులు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావుగారు అధ్యక్షత వహించారు. శ్రీ నెహ్రూ తన జీవితకాలంలో ఎంతో మంది జాబులోనే గడిపారని ఏ మహాపురుషుడు ఆకర్షించలేనంతగా ప్రజలను ఆకర్షించారనీ శ్రీ కోటేశ్వరరావుగారు తన అధ్యక్షోపన్యాసంలో పేర్కొన్నారు. నెహ్రూ స్వారకనిధికి విరివిగా విరాళాలిచ్చి దిగ్విజయం మొనరించవలసిందిగా కృష్ణాజిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

కాపవరపుపేట శ్రీ టి.యస్. తలపతి రావుగారు మాట్లాడుతూ నెహ్రూ రూపొందించిన అలీన విధానాన్ని ఈనాడు 54 దేశాలు అనుసరించుకున్నాయన్నారు. పోలవరిస్తు సమాజ వ్యవస్థ త్వరితగతిని రాకపోయినట్లయితే ఎటువంటి పరిణామాలు జరుగుతాయో ఊహించుకోవటం దేశాల తర్కితనుబట్టి తెలుసుకొనటం కష్టం కాదని కూడా ఆయన అన్నారు.

ఆయన ప్రసంగ పొడవునా పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ జి.యస్. రాజాగారు పేర్కొన్నారు.

విజయవాడ పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ యస్.యం ఏ బుద్ధూసాగారు మాట్లాడుతూ గాంధీగారుపోయిన తరువాత నెహ్రూగారు ధన్నారని రైతుల్యంగావున్న ప్రజలు విస్పాహాయుపోయారన్నారు ఆంధ్రప్రదేశ్ సంపాదకులు శ్రీ నిరంజాల వెంకటేశ్వర్యగారు మాట్లాడుతూ గాంధీ, నెహ్రూలను విడదీసి మాట్లాడటం పాపకార్యం గాదన్నారు. లౌకిక సంపదతో పాటు నైతిక, ఆధ్యాత్మిక సంపదనుకూడా సమన్వయం చేసుకొంటేనే జాతికి భవిష్యత్తు వుంటుందని నెహ్రూ విశ్వసించారని పేర్కొన్నారు. నెహ్రూ ఆధ్యాత్మిక వాదానికి వ్యతిరేకమనే అపోహలు పొరపాటని, ఆయనకు కూడా ఆధ్యాత్మిక చింతనకలదని చెప్పుతూ తనలో మార్పు వచ్చిందని పేర్కొన్నట్లు నెహ్రూతో ఆర్. కె. కరంజియా ఇంటర్వ్యూ జరిపి ప్రచురించిన పుస్తక భాగాలను తదిని చదివినారు.

దేవుడు రాముడు అనివలవరిస్తూ ఆధ్యాత్మిక వాదానికి వ్యతిరేకంగా నడుచుకొనే వారుకూడా తప్పించుకొనేవే సంబంధాలు స్వతంత్రంగా వుండగలవు. ఇటువంటి సంబంధాలకు స్వతంత్రపార్టీ నాయకులనుండి తగిన అర్థక సహకారం లభించవచ్చు విమర్శలూ రావచ్చు. అయితే ఇటువంటి సంబంధాలు సత్ఫలితాలను యిచ్చేకాలంలో యితర దేశాలతో, మరింత గట్టి సంబంధాలు పెట్టుకోవలసిన అవసరం వుంది. మాస్కోలో మెహతా విజయాన్ని దృష్టి పెట్టుకొని యితర దేశాలతో యిలాంటి విధానమే అవలంబించాలి.

ఇటీవల వారాలలో ప్రభుత్వ విధానం మార్పులో జరుగుతున్నాయి రాజకీయ పార్టీలలోనూ యీ మార్పు కనబడుతున్నది.

అయితే ప్రభుత్వ పార్టీలో వున్న 'సిండికేట్' 'పదవీవ్యామోహం' గుర్తించతగిన విషయాలు, ఈ విషయం కాంగ్రెస్ పార్లమెంటరీ ఎన్నికలలో బయటపడ్డాయి. సిండికేట్ నాయకుల తెరవెనుక భాగోతం అప్పటినుండీ బాగా బయటపడింది.

సిండికేటులో వున్న నాయకత్వం ప్రభుత్వ పార్టీకి బాగా విరాళాలు వసూలుచేసి పెట్టారంటు, ఈ విరాళాలే తమ నాయకత్వ బోరాలలో విజయం సాధిస్తున్నాయి.

అయితే యిటీవల యీ రాజకీయ పెట్టుబడు దారులనుండి విరాళాలు వసూలుచెయ్యడం తగ్గుతూ తయారయ్యింది. తనమీద తన అనుచరుల మీద యీ సిండికేటు నాయకులు పెద్దపెట్టున ఎదుచుకు పడుతున్నారని తన దగ్గర సంచలను దూళగా కొడుతున్నారని చీప్ యిటీవల ఫిర్యాదు చేశారట. అందువల్ల విరాళాలు సిండికేటు నాయకుల మీద తగిన దర్యాప్తు తీసుకోవాలనిగూడా ప్రభుత్వ పార్టీ నాయకత్వంతో చెప్పాడట.

దీనివల్ల పర్యవసాన్నుంచి నాయకులలో వైరుధ్యాలు పెరిగే అవకాశాలున్నాయి వచ్చే సాధారణ ఎన్నికలనాటికి 5 కోట్లరూపాయలను విరాళాలుగా సేకరించాలనిగూడా అతుల్యఘోష్ దర్శనం జరుపుతున్నారు.

న్యూయేజ్, మే 2

మంచినీటి సరఫరా పథకాలకు 2½ కోట్లు మంజూరు

రాష్ట్రప్రభుత్వంచే

హైద్రాబాద్, మే 27

2 వేల మంది నీటి సరఫరా పథకాలనిమిత్తం రాష్ట్రప్రభుత్వం 2 కోట్ల 60 లక్షల రూపాయలను కేటాయించింది ఈ పథకాలలో ప్రస్తుతం పనులు జరుగుతున్న 871 పథకాలు కూడా చేర్చబడ్డాయి నాల్గవ పంచవర్ష ప్రణాళిక కాలంలో ఈ పథకాలు అమలు జరుపబడతాయి ఈ పథకాల నిర్వహణకు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశారు.

శ్రీ దీన దయాళ్ వితండ వాదం

బెంగుళూరు, మే 26

భారతదేశం అణుబాంబును తయారు చేయాలనీ, రక్షణ బడ్జెట్‌ను 20 లక్షలవరకు పెంచాలనీ 22 ఏండ్ల యువకుడు వైన్యం లోనికి తీసుకోవాలనీ భారతీయ జనసంఘం ప్రధానకార్యదర్శి శ్రీదీనదయాళ్ ఉపాధ్యాయ అన్నారు.

చైనా-పాకిస్తాన్ దాడులను త్రిప్పి కొట్టడానికి మన విధానాలను పునః పరిశీలించాలని ఆయన అన్నారు.

వారికంటే ఆ పేరు తంచకుండానే అధ్యాత్మిక పొన్నత్యానికి ఆదరణ యుతంగా కృషిచేసిన వారితో పూజనీయులని పేర్కొన్నారు.

కానవ సత్యులు శ్రీ కానాని వీరభద్రత్వంగారు మాట్లాడుతూ నెహ్రూకున్న కలలు పరిచేందుకు కృషిచేయవలసిన బాధ్యత ప్రజలందరిపై నున్నదన్నారు. తరువాత "ఆంధ్రజ్యోతి" సంపాదకులు శ్రీ నార్ల వెంకటేశ్వరరావుగారు మాట్లాడుతూ శ్రీ నిరంజాల వెంకటేశ్వరయ్యగారు చెప్పినట్లు గాంధి నెహ్రూ లిద

ప్రాణం విలువ త్యాగం

"మానవుడికున్న అన్నిలోకాల్లా అమూల్యమైనది ప్రాణం. అది అతనికి ఒకే స్థానం ప్రసాదించబడింది. కనుక, తన జీవితం వెనుకకు తిరిగి చూసుకొంటే అల్పత్వమూ, నీరసత్వమూ లేకుండా జీవించానన్న సంతృప్తి పొందగలగాలి. ఆ కారణంగా బాధపడకుండా అంతేజుల్లు జీవించాలి. చనిపోయే సమయాన గుండెజీరుచేయి వేసుకొని బ్రతికున్నంత కాలం "నా జీవితంలా మానవజాతి స్వాతంత్ర్యం కోసమే పోరాడాను" అని చెప్పగలిగేలా జీవించాలి"

ఈ వాక్యాలలో పండిత జవహర్‌లాల్ నెహ్రూ తన "భారత దర్శనం" గ్రంథాన్ని ముగించారు.

నెహ్రూ మానవప్రాణాన్ని అంత విలువైన ఎలా ఎంచారు.

అంత విలువైన ప్రాణాన్ని పరిపూర్ణ నిష్ఠతైన ఆశయాన్ని సాధించడానికి వెచ్చించాలని, త్యాగం చేయాలని ఆయన తలంచారు

జీవితంలో అల్పత్వము, దీనత్వమూ నివికిరాదని ఆయన భావించారు.

కాని, ప్రపంచంలో ఎన్నెన్ని ఆత్మహత్యలు జరిగిపోతున్నాయి! ఎందుకు జరుగుతున్నాయి?

"న్యూయార్క్ టైమ్స్" అందనాప్రకారం అమెరికాలో మరణాలకుగల మొదటి పది కారణాలలో ఆత్మ హత్య ఒకటనీ, యువ జనులలో మరణాలకుగల మొదటి అయిదు కారణాలలో అది ఒకటనీ తెలుస్తున్నది.

అమెరికాలో సుమారు 28 వేలమంది ఆత్మ హత్యలు పొర్చుతున్నారు.

నిరాశ, నిస్పృహ, రేపు గడవడం ఎలా? అన్న ఆందోళనవంటి కారణాల వల్ల మానవునిలో ఆత్మ విశ్వాసం అంతరించి, ఆత్మ హత్యకు దారితీస్తున్నాయని సామాజికశాస్త్రజ్ఞులు ఉపదేశం చేస్తున్నారు.

ఆత్మ హత్యకు అధారభూతమైన పై హేతువులను సమాజంలో లేకుండాచేసినవాడు మానవుడు నిజమైన మానవుడుగా జీవించగలుగుతాడు.



నాపను నడిపే బాధ్యత నవతరానిదే

ఫొటో: పి. మోహన్ మూర్తి

దొంగతనం: భంగపాటు

"నాపేరు మస్తాన్. వయస్సు 23 సంవత్సరాలు. మాజీపీడు కాలూకాలోని మీర్జాపురం నా గ్రామం. నా తల్లి దండ్రులు పరువుప్రతిష్ఠలతో బ్రతికారు. రోజూ కూలీలో రాయికొట్టి అయిదారు రూపాయలు సంపాదించుకుంటూ మొదట్లో నిజాయితీగానే బ్రతికేవాడ్ని.

దురదృష్టవశాత్తూ దుస్సాంగత్యానికి లోనయ్యాను. జ్రాగుడు, జూదం, వ్యభిచారం మొదలైన దుర్వసనాలకు అలవాటుపడ్డాను. మొట్ట మొదట్లో పురానా మనుష్యుల్లా బ్రతుకుతున్న కొంతమంది పంచాయితీ అధ్యక్షుల సంహాపై రామ మువక్కాయల దొంగతనం ప్రారంభించాను. తర్వాత గొర్రెలను, మేకలను దొంగిలించటం, ఆరంభించాను. దొంగతనాల్లో ఆరితేరిన వాడిగా తయారయ్యాను. ఇళ్ళల్లోపడి డబ్బు, దస్కం కాజేయడం, ఏమీదొరకకపోతే చివరకు కోళ్ళనుకూడా కాజేయటానికి అలవాటుపడ్డాను.

ఎన్నో దొంగతనాలు చేశాను. కాని తీరా వెనక్కి తిరిగిచూసుకొంటే నాకు మిగిలిందేమిటి? దొంగిలించిన సొమ్ములో అణుకు చిల్లిగవ్వకూడా నావద్ద లేదు. నా కుటుంబం దరిద్రంతో మలమల మాడిపోతూనేవుంది నాకిద్దరు విడ్డలు. నా విడ్డలూ, వాళ్ళ తల్లీ కట్టుబట్ట, తింటానికితిండిలేక అలమటిస్తూనే వున్నారు. దొంగిలించిన సొమ్ము నెప్పుడైనా నా కుటుంబానికి ఖర్చుపెట్టిన పాపాన పోలేదు నేను.

డబ్బు కొల్లగొట్టాను. దొంతనాల వల్ల లాభ పడింది నేనుకాదు. నా దొంగతనాల వల్ల చాలమంది వ్యాపారులు, హోటల్ యజమానులు, కమీషన్ వ్యాపారులు, కసాయి వ్యాపారులు నేడు 'పెద్దవారై' ధనవంతులయ్యారు.

క్లబ్బులు, వ్యభిచారగృహాలవల్లనేను పూర్తిగా చెడిపోయ్యాను. నా జీవితం నాశన మయింది. నా భార్య బిడ్డలను చూస్తుంటే నాకడుపుతరుక్కుపోతుంది. నా కుటుంబాన్ని సర్వనాశనం చేసుకున్నాను"

వీరవల్లి పోలీస్‌స్టేషన్‌లో నిర్బంధంలో ఉన్న ఒక యువకుని పత్రికా విలేకరులు ఇంటర్వ్యూచేయగా అయన కునోట వెంట వెలువడిన వాక్యాలివి.

తాను ఎక్కడెక్కడ దొంగతనాలు చేసిందీ, ఆ సొమ్ము ను ఎవరెవరికి అమ్మిందీ వివరంగా చెప్పాడు షేక్ మస్తాన్.

దుర్వ్యసనాలకు లోనయ్యావుగదా! మరి ఇక ఎలా దొంగతనాలు మానగలవని ఒక విలేకరి అడగ్గా "చేసినవాటికి పశ్చాత్తాపపడుతున్నాను. నే చేసిన దొంగతనా లన్నింటిని గురించి న్యాయాధికారులకు చెప్తాను. క్షమించమని వేడుకుంటాను. ఇకముందు దొంగతనాలు మానివేసి కష్టంచి జీవించ దలచాను, అన్నాడు షేక్ మస్తాన్.

షేక్ మస్తాన్ నూజివీడు తాలూకాలోని గ్రామాల్లోనూపరిసర ప్రాంతాలలోను పెక్కు దొంగతనాలుచేసి ఈనెల 18 వ తేదీ పట్టుబడ్డాడు.

తన వద్ద దొంగ సొత్తును కొన్న వారి పేర్లను చెప్పగానే, వారినుండి ఆ సొమ్ములను పోలీసులు వశం చేసుకొని పోగొట్టుకున్న వార్కి అప్పగించారు.

ఇది నెహ్రూ ఆశయావళి

భారతదేశం నా మాతృ దేశం. అనుక్షణం నేను ఆదర భావంతో ఈ దేశాన్ని స్మరించుకొంటాను. వందకోట్ల మంది ప్రజలే నా భారతమాత.

నేను ఇవాళ ఉండవచ్చు. రేపు ఉండకపోవచ్చు. కాని, భారత దేశం మరణించదు.

భారత దేశంలో అతి దారుణంగా కొట్టాచ్చినట్టుగా కన్పించేది దారిద్ర్యం. ఈ దారిద్ర్యం భగవంతుడు విధించిన శిక్షకాదు. సంఘంలో అనివార్యమైన స్థితికూడాకాదు. ఇతరులు పేదవారి జేబులు కొట్టడం ఒక్కటే దారిద్ర్యానికి నిజమైన కారణం

పడకకుర్చీలను విరగ్గొట్టిపారేయాలి.

అని మనిషిని పోమరిగా తయారు చేస్తాయి.

నాకు ఆస్తిక, నాస్తిక తగాదాలో నిమిత్తంలేదు. మనిషే నా భగవంతుడు.

న్యాయాన్ని అణచివేయడానికి ప్రయత్నించినప్పుడు విప్లవం తలఎత్తుతుంది.

గత చరిత్రను గురించి గర్వపడడం వ్యర్థము. మన వర్తమాన చరిత్ర, భావిచరిత్ర, మంచిదనే భావం గొప్పది. మాటిమాటికి గత చరిత్రను వల్లించడమంటే, వ్రస్తుత చరిత్రను విస్మరించడమే.

అన్నివేళల మనిషి మేలునుగురించి ఆలోచించువాడే నిజమైన మానవుడు.

అదర్శాలను గురించి మాట్లాడు నప్పుడు చాలామంది పెద్దమనుషులవుతారు. ఆచరించవలసి వచ్చేసరికి తప్పించుకొంటారు.

ఆత్మహత్య కంటె నీచమైనది మరొకటి లేదు.

కర్రకో మనుష్యులను పారించే రోజులు గతించాయి.

అవకాశాన్నిబట్టి మాట్లాడే వారిని ఎప్పుడూ నమ్మకండి.

ప్రపంచంలో ఆలోచన కంటే విప్లవాత్మకమైనది మరొకటిలేదు.

ఈనాటి యువత తనకు తానే సంఘటిత మవుతున్నది. నేటి సంఘర్షణలకు, దారిద్ర్య బాధలకు స్వస్తి చెప్పి మానవ సంఘ వ్యవస్థను స్థాపించడానికి మార్గాలను అన్వేషించడంలో నిమగ్నమైంది.

అతితెలివి మూర్ఖత్వానికి మారు పేరుతప్ప మరొకటి కాదు.

దయాధర్మాలు, సేవలు పేదవారికి అక్కర్లేదు. దారిద్ర్యాన్ని, బాధలను సృష్టిస్తున్న ఇప్పటి వ్యవస్థనుమార్చాలి. ఈ మార్చినప్పుడు మాత్రమే దారిద్ర్యాన్ని పారదోలగలం.

ఈనాటి ప్రపంచానికిగల ఆశాకిరణం సోషలిజం ఒక్కటే.

ప్రతి మనిషికి ఒకే సిద్ధాంతం, ఒకే నమ్మకం వుండాలి.

కారులో కూర్చున్నంత మాత్రాన ఎవరూ గొప్పవారు కారు. దానిమీద కాకికూడా కూర్చోవచ్చు.

మంచిపుస్తకాలు నిజమైన స్నేహితుల వంటివి.

విశ్వాసం అదృష్టం కంటే గొప్పది. పట్టుదలగల మనిషి అదృష్టంకోసం ఎదురుచూడడు.

మెత్తని కట్టువరుపు మీద కూర్చుని, పేదలనుగురించి మాట్లాడటం మోసమే.

పేదలను గౌరవించినందు వల్ల మన గౌరవం హెచ్చుతుంది.

విద్రోహి పొట్ట చాలా పెద్దదిగా వుంటుంది. అతడు దేశాన్నంతా కబళించగలడు.

యువతరం కదిలితే, ఈ దేశాన్నే మార్చివేయగలదు,

(జవహర్ నెహ్రూ సూక్తులు)

ఇది జానపద కథకు మొదటి భాగం

రాకుమారుడు: పల్లె పడుచు

అనగనగా ఒక రాజు. ఆ రాజుకి లేకలేక ఒక కొడుకు కలిగాడు. ఆ రాకుమారుడు అల్లారుముద్దుగా పెరిగి పెద్దవాడయ్యాడు. ఇక రాకుమారుడికి పెళ్ళి చేసి, రాజ్యభారం అప్పగించేద్దామని రాజు అనుకొంటుండగా—

అరాకుమారుడు ఒకరోజు వేటకు బయలు దేరాడు. అది అడవికి మీదు వేసవి. మిట్ట మధ్యాహ్నం వేళ రాకుమారుడు దారితప్పి నడుస్తూగొని, ఏడడగట్టుకు పోతున్నగొంతుకతో ఎట్టకేలకు ఒక పల్లెపట్టు ప్రక్కనగల బావి దగ్గరకు చేరాడు.

ఆ మాటలో నీడ తోడుకుపోవడానికి ఒక పల్లెపడచు అక్కడకు అన్నదే వచ్చింది.

రాకుమారుడు దోసిలి పట్టాడు

ఆ పల్లె పడుచు బావిలో నుంచి నీళ్ళు తోడి రాకుమారుని దోసిలిలో పోయబోయి, మనస్సు మార్చుకొని, వేల మీద పారబోసింది.

రాకుమారునికి ఆ తరుణి చేష్ట అర్థం కాలేదు.

అమె కళ్ళలోకి అతను దీనంగా చూశాడు

అమె మళ్ళీ నీరు తోడింది. అతను ఆశగా మళ్ళీ దోసిలి పట్టాడు రెండోసారి అమె అతని దప్పిక తీర్చలేదు. నీటిని నేలమీదనే పారబోసింది.

అయిదారుసార్లు ఆ తరుణి అదే పని చేసింది.

రాకుమారుని వళ్ళు మండింది. కళ్ళనీళ్ల పర్యంతమైంది.

చివరకు అమె అతని దోసిలిలో నీరు పోసింది, అతని దప్పిక తీరింది

దప్పికగొన్న ఆ రాకుమారుణ్ణి ఆ పల్లె పడుచు ఎందుకు అలా నిర్దయించినట్టూ అందులోని అర్థమేమిటి?

ఈ ప్రశ్నకు స్పష్టంగా సమాధానం చెప్పింది, ఈ కథ ద్వితీయ భాగం వచ్చేవారం "సంగమిత్ర"

తరుణ జగతి, C/o (నిరాలా ద్ర)

మెదడుకు మేత

బ్రతుకువారం తత్వలేక, ఆత్మ విశ్వాసం కోల్పోయి ఆత్మహత్యా ప్రయత్నానికి సమకట్టిన అభాగ్యుడు. తనవద్దనున్న చిరుగుల చొక్కాకై అర్థించిన మరో దీనుణ్ణి చూచి తన కన్నా వికృష్ట స్థితిలో ఎంతమందో జీవిస్తుండగా తానెందుకు మరణించాలి అని ప్రశ్నించుకున్నాడు. తాను కూడా జీవిత సమరాన్ని సాగించగలననే ఆత్మస్థయిర్యం అతనిలో పొడమరించింది. తత్ఫలితంగా ఆత్మహత్యా ప్రయత్నాన్ని విరమించుకున్నాడా మానవుడు.

సమాధానాలు పంపినవారు:

కె. వి. వి. సత్యనారాయణ, కె వెంకటరమణ ఇనుకపూడి, కె. సత్యనారాయణ పలిపేడు, జి. యాదిలాల్ సిద్దిపేట, వి. మనోహరరావు, వి. ప్రభాకరరావు పరంగల్, డి. వెంకటేశ్వరరావు వంతపేట, వి. కృష్ణ వేణి సత్యనారాయణమూర్తి విజయవాడ, పై. రామదాసు గుడ్లవల్లేరు, కె. నాగరత్నం పిఠాపురం, ఆర్. రామారావు కంచికచర్ల, వి. యస్. గంగాధరరావు అంబాజీపేట, వి. సత్యనారాయణ పరంపురం, జి. క్యాంలాల్ సిద్దిపేట, పి. ఉల్లాయిన్న కడప, యస్. రామకృష్ణారావు బోనేపూడి డి. వెంకటేశ్వర్లు చీరాల, ఆర్. వెంకటయ్య, వి. కొమ్మయ పరంగల్, 'లింగం' నవుయూరు టి. సత్యనారాయణ మాదర్లపాడు, పి. అడుబ్ కుమార్‌బాబు ఏలూరు, యస్. వెంకట్రావు పట్నాయక్ పాకలపాడు, యస్.పి.డి యస్. రావు బిట్రగుంట, జి.కృష్ణమూర్తి పెనుగొండ, డి. హేమలత రాపూరు, జి. శ్యామసుందర్ పాకుపాడుగొండ, కె. సుబ్రహ్మణ్యం వెంగళాంబపురం, జె. పున్నారావు, జె. వి ఆర్. పి. కుమార్ కర్నూలు, ఎ అపారావు (రాధా పూడి, పి.హెచ్. సోమేశ్వరరావు రాజమండ్రి, పి. కృష్ణశాస్త్రి విజ్వర, జి. నరసింహారావు విమగొండ, యస్. డి. వి. పి. బాబూరావు రాజమండ్రి, యస్. వి. ద్వాత్ ఏలూరు, పి. శ్రీరాజ మక్కివారి గూడెం. వి. కె. వి. శాస్త్రి పెడన, పి.హెచ్. పుల్లమ్మ తెనాలి యస్. సిద్యయ్య కొల్లూరు జి. శ్రీ హరిరావు, పూలుపాడు, యస్. నారాయణమూర్తి కొల్లూరు, వ్యర్థశ్రీ పెనుగొండ, పి. అనిరారాయణరావు, పి. నారాయణరావు, పి. కృష్ణమూర్తి, యం. పరీంబేగ్, ఎ. రామచంద్రమూర్తి పి సూర్యనారాయణ, ఎ మల్లీశ్వర రావు మొల్లూరు, టి. శ్రీనేశ్వర్, టి. లింగేశ్వర్ పరంగల్, పి. సుబ్రహ్మణ్యేశ్వరరావు, పి. అశోక్‌కుమార్ పొన్నెకల్లు జి. రామచందర్ పరంగల్, పి.హెచ్. వి. స్వామి విజయవగరం. యం. పాండురావు ఎడ్లపల్లి పై. వెంకటరమ్య రెంటచింతల, జి. సత్యనారాయణ మహబూబాబాద్, జి. ప్రమీలాదేవి ఎడ్లపల్లి. కె. నరసింహమూర్తి పెనుగొండ, పి. రామమోహన్ రెడ్డి నిజాంపట్నం, యం సుధాకర్ రెడ్డి అత్మకూరు. కె వెంకటేశ్వర్లు అల్లూరు, కుమారి టి. శాంత తరిమెల, కె పాండురంగారావు పాంపర్రు. పి. సుబ్బారెడ్డి చీరాల. పి. వి. రామయ్య విజయనగరం, వి. రామరాజ్యలక్ష్మి కపిలేశ్వరపురం. టి కృష్ణారావు ఏలూరు. యల్. ఎ. ప్రాతురాజ రాజమండ్రి, జి ప్రేమలీల రామతండ్రపురం. యస్ పాండురావు జూలపాలెం. వి. గిరిరాజు తేంపోడు. పి హెచ్. సురేష్ గన్నవరం యస్. ప్రభాకర్ పెద్దపల్లి, వి.మాణిక్యాలరావు అనకాపల్లి ఎ.వంశీరావు ఒంగోలు.వెంకట్రావు గొల్లపల్లి ఎ. శంకరవర ప్రసాదరావు పెద్దాపురం. పి పి కృష్ణారావు విజయవాడ, పి పుల్లారావు పూటూరు. పి. కోటేశ్వరరావు అద్దంపేట. కె. వి. రామకృష్ణ యండగుండి, కె. శ్రీ రామమ్మ పెనమలూరు.

మెదడుకు పదును కల్గించే జానపద కథ

"రాజకుమారుడు, పల్లెపడుచు" అనే జానపద కథమువరుపగా మెదడుకు మేత, కీర్తిక శ్రీ ద ప్రచురింప గలమని తెలుపడానికి సంతోషిస్తున్నాము.

చర్చా వేదిక

మూడేళ్ల డిగ్రీ కోర్సు కొనసాగించాలి

భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి విద్యావిధానాన్ని కొరకు ప్రభుత్వం అనేకరకాలైన ప్రయోగాలు చేయూనే వస్తుంది. అయితే ప్రాథమికంగా తీసుకోవలసిన దశలను వదిలేసి, ఎన్ని ప్రయోగాలు చేసినా ప్రయోజనం శూన్యం అనే విషయాన్ని ప్రతివారు సుకుపుగా గమనించవచ్చు. భారతదేశంలో బ్రిటిషువారు వారి పుపయోగ కొరకు తయారుచేసిన విద్యాబోధన. విద్యార్థులను పదలివేయ లేదు విద్యావిధానాన్ని జాతీయ విద్యావిధానంగా మార్చేయకపోవడం మన ప్రభుత్వం కృషి లేకపోలేదు. బోధన పద్ధతిని ఇప్పటికీ ఇంగ్లీషు మీడియంలోనే కొనసాగిస్తూ మాతృభాషలో పుస్తక విద్యాబోధన జరగాలనే అంశాన్ని అంగీకరిస్తూనే. అమలులో పెట్టడానికి కించిత్తు ప్రయత్నాలు చేయకుండా, కాలయాపన చేస్తున్నారు. అలాంటి మూల అంశాలను మార్చివేయకుండా యెన్ని ప్రయోగాలు జరిపినప్పటికి పరిణామం "0" (జీరో) తప్ప మరేమి కన్పించదు.

ప్రస్తుతం మన దర్శనీయాంశం 3 సంవత్సరాల డిగ్రీకోర్సును రద్దుచేసి, తిరిగి ఇంటర్ మీడియేట్ కోర్సును పునరుద్ధరించాలని కొంత మంది విద్యావేత్తలు సూచిస్తున్న దానిమీద సవ్యాపనవ్యాఖ్యలపరిశీలన, విద్యాప్రమాణాలను మెరుగుపరచాలనే ప్రధానోద్దేశ్యంతో కొన్ని ఎన్నదైన మార్పులను విద్యా విధానంలో తీసుకురావాలనే వుద్దేశ్యంతో 3 సంవత్సరాల డిగ్రీ కోర్సును ప్రవేశపెట్టారు. ప్రధానంగా పాత నిబంధనలకు, కొత్తనిబంధనలకు మధ్య మున్న భేదాలను పరిశీలించిన పిదప ఒక నిర్ణయానికి వచ్చా.

ప్రధానంగా మనకు కానవస్తున్న భేదము సంవత్సరాలను కారుమారు చేయటం. ఇంటర్ మీడియట్‌లో నున్న 2 సంవత్సరాలను తీసి 1 సంవత్సరాన్ని పి. యు సి. గాను, మరొక సంవత్సరాన్ని బి. ఎ లోను కలిపి సంవత్సరాలు గారడీ చేశారు. దాని వలన విద్యార్థులకు అదనపు మీదు ఆటంకపోగా అపకారమే జరిగిందని చెప్పవలసి వస్తుంది. విద్యార్థికి యేరకంగాను పుపయోగపడని పట్టెక్కని ప్రవేశ పెట్టడం. పట్టెక్కు లాన్ని పెంచి విద్యా ప్రమాణాలను అభివృద్ధి చేయడానికి ఇదులు దిగజార్చారని చెప్పవలసి వస్తుంది.

పి యు సి లో విద్యార్థులు పరిపక్వతి గమనిస్తే పరిశీలించినట్లయితే, యస్. యస్ యల్. సి. వరకు మాతృభాషలోనే విద్యాబోధన గరపి, కళాశాలలో ప్రవేశించి ఇంగ్లీషు మీడియంలో చదవవలసి వచ్చేటప్పటికి విద్యార్థులకు 10 నెలల కాలములో. 4 నెలలపైగా ఇంగ్లీషుని అర్థం చేసుకొనటానికే కాలాన్ని వ్యయ చేయవలసి వస్తుంది. మిగిలిన అరు నెలల కాలంలో అర్థం కాని పాఠ్యాంశాలతో ఫలితం దక్కని పరీక్షలలో కృతార్థులు కావలసియున్నది. దీని కితోడు అర్థం పట్టెక్కువారికి, పైన్సు, పైన్స్‌వారికి అర్థం తప్పనిసరి పట్టెక్కుగా ప్రవేశపెట్టడం వలన, విద్యార్థులు మెయిన్ పట్టెక్కు మీద చేయవలసిన కేంద్రీకరణ కొంత తగుకుంటుంది. విద్యార్థులు వారికి అనక్తిదాయకమైన విషయాల మీద పరిశీలన చేయడానికి వీలు లేకుండా, మీ దాశక్తి అభివృద్ధి చేసుకొనడానికి వీలులేకుండా ఈ పద్ధతి చాలా అటంకకరమైనది.

తరువాత కి సంవత్సరాల డిగ్రీ కోర్సునరికిద్దాం. కొత్త నిబంధనసనుసరించి బి. ఎ లో ఆనరర్ ఏడ్యుకేషన్ పట్టెక్కు ఒక రెండవ ప్రధానాంశం మెయిన్ పట్టెక్కు విషయం పాత నిబంధ ప్రకారం మెయిన్ పట్టెక్కు ఒకటివుంటే దానికి సబ్సిడియరీగా రెండు పట్టెక్కులను ప్రవేశపెట్టాలి, విద్యార్థినకు అనక్తిదాయకమయిన విషయంలో పరిపూర్ణత్వాన్ని పొందడానికి తోడ్పడుతుంది అభివృద్ధిగావడానికి అవకాశాలు ఏర్పడుతాయి కొత్త నిబంధనల ప్రకారం బి. యు సి. ఏ. లోవున్న పాఠ్యాంశాల పద్ధతులు పరిశీలించినట్లయితే మొత్తంగా విద్యార్థుల విద్యాప్రమాణాలను పెంచడానికిగాకుండా, విద్యార్థులకు కష్టం కలిగించి యేరకంగానైనా తప్పించడానికే పెట్టినట్లుగా కన్పిస్తుంది. అయితే నేను 3 సంవత్సరాల డిగ్రీ కోర్సును తీసివేసి, తిరిగి ఇంటర్ మీడియట్‌ను పునరుద్ధరించాలనే విద్యావేత్తల అభిప్రాయంతో యేకీభవించడంలేదు కొన్ని ప్రధానమైన మార్పులు చేసినట్లయితే 3 సంవత్సరాల డిగ్రీ కోర్సులోనే కళాశాల విద్యాబోధన కొనసాగించడ మంచిదని నా అభిప్రాయం.

ఇటీవల కొన్ని రూల్స్ రివైజ్ చేయటం జరిగింది. పి. యు సి. లో పైన్సు వారికి అర్థ్సు, అర్థ్సు వారికి పైన్సు పట్టెక్కు లేకుండా ప్రమోషనకరమైన మార్పు జేశారు కొన్ని విశ్వవిద్యాలయాలలో ఆనరర్ ఎడ్యుకేషన్ పట్టెక్కు పూర్తిగా రద్దుచేశారు 3 సంవత్సరాల డిగ్రీ కోర్సులో ప్రతి సంవత్సరం కొన్ని పట్టెక్కులో పరీక్ష పరీక్షలు జరపడం విద్యార్థుల భారాన్ని తగ్గించి, విద్యా ప్రమాణాలు పెరగడానికి వీలుగా నున్నది గతంకన్న ఈ మార్పులు కొంత వయం ప్రధానమైన రెండు మార్పులు జేస్తే 3 సంవత్సరాల డిగ్రీకోర్సు విద్యార్థులకు అనుకూలంగావుంటుంది. కళాశాలలో పి. యు సి ని పూర్తిగా రద్దుచేసి హైస్కూల్సులో గమక పూర్తిగా 7వ ఫారమ్ ప్రవేశపెట్టి కళాశాలలో ఒక్కటి సంవత్సరాల డిగ్రీకోర్సు వుంటే బాగుంటుంది. ప్రధానమైన విషయమేమిటంటే కళాశాలలు, విశ్వ విద్యాలయాలలో కూడ మాతృభాషలో విద్యాబోధన ప్రవేశపెట్టగల్గితే, 3 సంవత్సరాల డిగ్రీ కోర్సుని రద్దు చేసి తిరిగి ఇంటర్ మీడియట్‌ని పునరుద్ధరించాల్సిన అవసరమేమీ వుండదని నాదృఢమైన అభిప్రాయం.

విద్యావేత్తలు మరల ఒక పర్యాయము పునరాలోచించి తమ నిర్ణయాన్ని (అభిప్రాయాన్ని) మార్చుకొంటారని ఆశిస్తూ, 3 సంవత్సరాల డిగ్రీ కోర్సులో విశ్వవిద్యాలయాలు తగు సవరణలు తీసుకొనివచ్చి విద్యా ప్రమాణాలు పెరిగేటట్లు కృషి చేస్తారని ఆశిస్తూ ఈ వ్యాసాన్ని ముగిస్తున్నాను.

కె. పూర్ణచంద్రరావు,

ఇంటర్మీడియేట్ కోర్సును పునరుద్ధరించాలి

ఉన్నత విద్యా ప్రమాణాలు పెంచాలంటే విద్యార్థులు విజ్ఞానాన్ని తక్కువ వ్యవధిలో పొందాలంటే, విద్యార్థులు ఉత్సాహకరంగా ఎదుర్కొనేటట్లు చేసి, పై తరగతులను పరిశ్రమ అర్థము చేసుకోవాలంటే మూడేళ్ల డిగ్రీ కోర్సును రద్దుచేసి ఇంటర్ మీడియట్ కోర్సును తిరిగి పునరుద్ధరించడం అవసరం. పాత విధానం రద్దుచేయడం వలన అనేక చిక్కు సమస్యలు నెమర్కొనవలసి రావడమే కాకుండా, విద్యార్థులు ఈవిధానమువలన తీవ్రమగు అసంతృప్తికి లోనగుతున్నారు. స్వల్పకాల పరిమితిలో అధికకోర్సును అర్థంచేసుకోవడం అసాధ్యమే, ముఖ్యంగా పి యు సి కోర్సును ఇవ్వవస్తున్నారు. ఒక సంవత్సర కాలంలో కథను అర్థముచేసికొని పై తరగతులో

(మిగతా 6 వ పేజీలో)

మాజోలికి రావద్దు

నవనమూజ ... సోషలిస్టు ప్రపంచం మాతోవుంది. మాజోలికి రావద్దు

పాఠకులకు 'తరుణజగతి' విజ్ఞప్తి

"తరుణ జగతి" తీసుకెళ్ళుచున్న తరుణ మనస్కుడు అభిప్రాయాలు, విమర్శలు, సలహాలేమిటో తెలుపగోరుచున్నాము. మీ భావాలు గుణంగా దీనిని తీర్చి దిద్దడానికి ప్రయత్నిస్తాం.

రేడియో

శనివారం, మే 29

శక 1887 ★ జ్యేష్ఠ ౯

విజయవాడ

357.1 మీ (840 కిలోసై.)

ఉదయం: 6-30 సుప్రభాతం, 6-40 అం. వా. 6-45 భక్తిరంజని- శ్రీ వేంకటేశ్వర సుప్రభాతము, 6-55 సూక్తి ముక్తావళి, 7-00 తె. వా: 7-15 సంగీత శకలం, 7-30 వార్తాబృందం, 8-00 అం. వా. 8-15 ప్రాంజలి: 8-30 టి. ఆర్. సుబ్రహ్మణ్యం. 9-00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మికులకు - హై. రిలే; 1-0 హై రిలే. 1-30 వార్తలు-వ్యాఖ్యలు; 1-40 హిం. వా. 1-50 తె. వా. 2-00 వాతావరణ సూచన, బొమ్మరిల్లు: 3.00 ప్రసార సమాప్తి.

సాయంత్రం. 6-00 స్థానిక ప్రకటనలు. 6-05 ప్రాం. వా: 6-15 ప్రస్తుతాంశం: 6-20 గ్రామస్తులకు. 7-00 తె. వా: 7-15 గ్రామస్తులకు: 7-30 తరతరాల సంస్కృతి - పర్వదినాలు - ప్రవంగం. 7.40 ఎర్రపాటు. 7-45 నాటిక - హై. రిలే: 8-00 శ్రోతలు కోరిన పాటలు: 8-30 రేడియో న్యూస్‌రీల్ - ఢి. రి. 8-45 లలిత సంగీతం. 8-55 ప్రస్తుతాంశం: 9-00 ఆం. వా: 9-15 ఆంగ్లమున: 9-25 విరామ సంగీతం. 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమం - ఢి రిలే: 11-00 అం. వా. 11-05 ప్రసార సమాప్తి - జన గణ మన.

హైద్రాబాద్ - ఎ

405.4 మీ (740 కిలోసై.)

ఉదయం: 6-30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ. 6-40 అం. వా. 6-45 భక్తిరంజని- వి. రిలే. 6-55 సూక్తి ముక్తావళి: 7-00 తె. వా. 7-15 సంగీత సర్వస్వం - భక్తి పాటలు: 7-30 ఎమ్. సుగుణబాబు - వీణ: 7-45 సుగమ సంగీత్ 8-00 అం. వా: 8.15 విజయవాడ వలె, 8-30 విజయవాడవలె: 9.00 సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మికులకు - ఆంధ్ర పురాణం - విజయనగర సామ్రాజ్యం: 1-00 రేడియో కళాశాల - సాహిత్య ఛీధులు రూపకం. 1-30 సినారికి - విలయ విద్వాంసులు. 1-40 హిం. వా. 1-50 తె. వా: 2-00 వాతావరణ సూచన, సుగం సంగీత్: 2-10 ఉ వా. 2-20 ఉర్దూలో కార్యక్రమం. 3-00 కన్నడ శ్రోతలకు. 3-15 మరాఠీ శ్రోతలకు: 3-30 బాలానందం. 4-00 ప్రసార సమాప్తి

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు. 6-05 ప్రాం. వా. 6-15 ప్రస్తుతాంశము: 6-20 హై. వి.వలె: 7-0 తె. వా. 7-15 హై వి.వలె. 7-30 చిత్రసీమ. 7-45 న్యాయం - నాటిక. 8-00 హిందీ ప్రసంగం. 8-10 సుగంసంగీత్. 8-20 ఉర్దూ ప్రసంగం: 8-30 రేడియో న్యూస్ రీల్ - ఢి రిలే: 8-45 ఈ మాసపు పాట. 8-50 విరామ సంగీతం: 8-55 ప్రస్తుతాంశం, 9-00 అం. వా: 9-15 ఉ.వా. 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమం ఢి. రిలే. 11-00 అం వా. 11-05 వాతావరణ సూచన, సమాప్తి - జన గణ మన.

హైద్రాబాద్ - బి

211.3 మీ (1420 కిలోసై.)
(60 98 మీ (4920 కిలోసై)

ఉదయం 6-40 అం. వా. 6-45 సంగీత గానం: 7-00 తె. వా: 7.15 సుప్రభాతం. 7.30 వేణువు. 8-00 అం.వా: 8-15 ప్రసార సమాప్తి.

1-00 కదంబం: 1-30 అం. వా: 1-40 గీతమంజరి: 1-50 తె. వా. 2-00 సమాప్తి

3-30 పిల్లలకు - తమిళం. 4-20 చిన్న పిల్లలకు. 5-00 ప్రసార సమాప్తి.

సాయంత్రం 6-30 పాశ్చాత్య సంగీతం. 6-00 అం. వా. 6-05 మద్రాసు ఎ వలె: 6-20 వాతావరణ సూచన. స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లం): 6-30 కార్యక్రమ వివరణ (తమిళం): 6-35 హరికేశనల్లూర్ ఎం. వైద్యలింగం: 7-00 తె వా. 7-15 సంగీతమాల. 7-30 నాటిక - తమిళం: 8-00 ఎ వేదినాయకి. 8-30 హరికేశనల్లూర్ ఎం వైద్యలింగం. 8-55 ప్రస్తుతాంశం. 9-00 అం. వా. 9-15 ఆంగ్లమున: 9-30 పుణక సమిక 9-40 విరామసంగీతం: 1-40 పాశ్చాత్య సంగీతం, 11-00 అం. వా: 11-05 ప్రసార సమాప్తి - జన గణ మన.

కడప

206.5 మీ (1180 కిలోసై)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)

సాయంత్రం 6-00 నుంచి రాత్రి 8-30 వరకు

కర్నూలు

89.42 మీ (3355 కిలోసై)
(హైదరాబాద్ మాత్రమే)

ఉదయం: 6-30 హై. ఎ. వలె: 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై.)

8-00 హై. ఎ. వలె: 9-00 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)
(హైదరాబాద్ మాత్రమే)

మధ్యాహ్నం: 12-30 హై. ఎ. వలె 2-01 వీణ: 2-10 యుగళ గీతాలు. 2.30 విజయలక్ష్మి రమణన్. 3-30 హై. ఎ. వలె, 4-00 ప్రసార సమాప్తి.

60.12మీ (4990 కిలోసై)

సాయంత్రం: 6-00 హై. ఎ. వలె: 6-20 గ్రామస్తులకు. 7-00 తె. వా: 7-15 గ్రామస్తులకు. 7-30 హై. ఎ. వలె. 8-00 వీణ. 8-45 హై. ఎ. వలె. 9-15 జానపదగేయాలు. 9-30 హై. ఎ వలె. 11-05 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి - జన గణ మన.

మద్రాస్ - బి

211.3 మీ (1420 కిలోసై.)
(60 98 మీ (4920 కిలోసై)

ఉదయం 6-40 అం. వా. 6-45 సంగీత గానం: 7-00 తె. వా: 7.15 సుప్రభాతం. 7.30 వేణువు. 8-00 అం.వా: 8-15 ప్రసార సమాప్తి.

1-00 కదంబం: 1-30 అం. వా: 1-40 గీతమంజరి: 1-50 తె. వా. 2-00 సమాప్తి

3-30 పిల్లలకు - తమిళం. 4-20 చిన్న పిల్లలకు. 5-00 ప్రసార సమాప్తి.

సాయంత్రం 6-30 పాశ్చాత్య సంగీతం. 6-00 అం. వా. 6-05 మద్రాసు ఎ వలె: 6-20 వాతావరణ సూచన. స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లం): 6-30 కార్యక్రమ వివరణ (తమిళం): 6-35 హరికేశనల్లూర్ ఎం. వైద్యలింగం: 7-00 తె వా. 7-15 సంగీతమాల. 7-30 నాటిక - తమిళం: 8-00 ఎ వేదినాయకి. 8-30 హరికేశనల్లూర్ ఎం వైద్యలింగం. 8-55 ప్రస్తుతాంశం. 9-00 అం. వా. 9-15 ఆంగ్లమున: 9-30 పుణక సమిక 9-40 విరామసంగీతం: 1-40 పాశ్చాత్య సంగీతం, 11-00 అం. వా: 11-05 ప్రసార సమాప్తి - జన గణ మన.



తిరుపతిలో జరిగిన ప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయ మహాసభలలో 'ఉపాధ్యాయ' వారిక ప్రధాన సంపాదకుడు శ్రీ విజయరామరాజు ఎం. ఎల్. సి. గారు ప్రసంగిస్తున్న దృశ్యం.

తిరుపతిలో 3 వేల మంది ఉపాధ్యాయుల ఊరేగింపు

అనేక విద్యా సమస్యలను చర్చించి, నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొనటంతో మహాసభసమాప్తం

తిరుపతి, మే 28

ఉపాధ్యాయులకు సంబంధించిన, విద్యకు సంబంధించిన సమస్యలను చర్చించి, తీర్మానించి, నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడంతో ప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయ, విద్యా, వైజ్ఞానికమహాసభలు ముగిశాయి.

ఈ ముగింపుకు ముందు జిల్లా మహాసభలనుండి ఎన్నికైన రాష్ట్రసంపుకౌన్సిల్ సభ్యులు (మొత్తం 101 మంది) ప్రత్యేకంగా సమావేశమై ఈ క్రింది కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

నూతన కార్యవర్గం

అధ్యక్షులు - శ్రీ చెన్నుపాటి లక్ష్మయ్య (ఎం. ఎల్. సి): ఉపాధ్యక్షులు: శ్రీ గుంటూరు నరసింహం, శ్రీ వి. వి. సుబ్బయ్య: ప్రధాన కార్యదర్శి: శ్రీ సింగరాజా రామకృష్ణయ్య (ఎం.ఎల్.సి): సహాయకార్యదర్శులు: శ్రీ కె. నాగమణి, శ్రీ నాదెళ్ళ సీతారామారావు: 'ఉపాధ్యాయ' వారిక ప్రధాన సంపాదకుడు: శ్రీ విజయరామరాజు (ఎం.ఎల్.సి): కార్యవర్గ సభ్యులు - శ్రీకాకుళం: శ్రీ ఎం. బాలకృష్ణమ్మ. విజయ: శ్రీ ఎ. నీలకంఠం, తూర్పుగోదావరి: శ్రీ యం. నరసింహస్వామి. పశ్చిమగోదావరి: శ్రీ వి.నారాయణస్వామి. కృష్ణా: శ్రీ వి.వంజీనగుంటూరు. శ్రీ కట్టల వెంకటేశ్వర్లు నెల్లూరు: శ్రీ కె. తిరిపాలు చిత్తూరు శ్రీ బి. కుప్పిరెడ్డి కడప. శ్రీయుత ఎల్లారెడ్డి అనంతపురం: కె. ఆర్. రంగనాయకులు కర్నూలు: శ్రీ వి. కృష్ణయ్య మన్సం పాతకాల ప్రతినిధి. శ్రీ సయ్యద్ సలాహ్. మహిళా ప్రతినిధులు, శ్రీమతి భూలక్ష్మి. శ్రీమతి వెంకటరమణమ్మ.

మహాసభలు ముగింపు సందర్భములో 22 వ తారీఖు మధ్యాహ్నం అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో రాత్రి ఎన్. జి. ఓ. సంఘాధ్యక్షులు శ్రీ శ్రీరాములు, ప్రముఖ కవి, ఎమర్కులు శ్రీ కె. వి. రమణారెడ్డి. అఖిల భారత ప్రాథమికోపాధ్యాయ సంఘాధ్యక్షులు శ్రీ సత్యనారాయణ ఎం. ఎల్. సి. గార్లు గంభీరోపన్యాసాలు చేశారు.

తొలుత కార్యదర్శి శ్రీ సింగరాజు రామకృష్ణయ్యగారు, ముఖ్య అతిథుల నందర్శి వేదికపైకి ఆహ్వానించారు. సభలో ప్రసంగించిన వారిలో ఉస్మానియా యూనివర్సిటీకి చెందిన శ్రీ వేదాంతాచారి, తెలంగాణా ఎయిడెడ్ ప్రయివేట్ టీచర్స్ గిల్డుకు చెందిన శ్రీ కె. ఎ. అయ్యంగారు కూడా గలరు. రాష్ట్రస్థాయి సభ్యత్వ ప్రతినిధి నాయకులు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు చదివిన వందేళ్ళ శ్రీ సింగరాజు రామకృష్ణయ్యగారు చదివారు. ఇంకా బల్లెరియా దేశం నుండి, శ్రీ నోరి రామకర్ణ తదితరులు సందేశాలు చదివారు.

ఆ తదుపరి తెలంగాణాకు చెందిన ఎలిమెంటరీ స్కూలు టీచర్సు అసోసియేషన్‌పు చెందిన శ్రీ కె. నారాయణమూర్తిగారు సందేశం ఇచ్చారు.

అపూర్వమైన ఊరేగింపు

ప్రసంగాల అనంతరం రాష్ట్రం నలుమూలల నుండి హాజరైన సుమారు 100 మంది మహిళా ప్రతినిధులతోసహా 3 వేలమంది ప్రతినిధులు తమ ఆందోళనను హక్కులను తెలియజేయుచ్చేకాక్షులు చేతుల్లో ధరించి జిల్లావారిగా బ్రహ్మాండమైన పూరేగింపు తీశారు. పూరేగింపులకు ముందు శ్రీ సత్యనారాయణ, శ్రీ సింగరాజు రామకృష్ణయ్య, శ్రీ విజయరామరాజు, శ్రీ చెన్నుపాటి లక్ష్మయ్య, చిత్తూరుజిల్లా ప్రాథమికోపాధ్యాయ సంఘ అధ్యక్ష కార్యదర్శులు, శ్రీ దేవసిద్ధే శ్రీ కృష్ణారెడ్డిగార్లు నడిచారు. ఆ తర్వాత మహిళా ప్రతినిధులు తర్వాతజిల్లాలవారిగా ప్రతినిధులు జయజయ ధ్వానాలుచేస్తూ వట్టణ వీధులగుండా నడుస్తుంటే కోలాహలంగా కనిపించింది. తిరుపతి పరిత్రరోనే యిలాంటి పూరేగింపు అదునా. మధ్య తరగతికి చెందిన వారినుండి వచ్చిన వారికో. ఇంతటి క్రమశిక్షణతో వీధుల్లో నినాదాలు చేస్తూ నడచిన పూరేగింపు - అడుదల చూచినవారన్నారు. ప్రధానంగా మహిళా ప్రతినిధుల్లో కొందరు అపేక్షపూరితంగా నినాదాలు యివ్వడం చూచినవారు పులకితులను చేసింది.

అర్ధరాత్రి వైజ్ఞానిక ప్రదర్శనలు జరిగాయి. మహాసభ ముగింపులో కార్యదర్శి శ్రీ సింగరాజు రామకృష్ణయ్యగారు వందనసమర్పణ చేశారు (వి. వి.)

రాజమండ్రి వద్ద గోదావరి తీరంలో విహారస్థలాలు

స్పెషల్ ఆఫీసర్ ప్రకటన

రాజమండ్రి మే 25

రు 350000 ల అప్పుతో గోదావరి గట్టు వెడల్పు చేయబడు తుందని దీనితోరాజమండ్రి పౌరులు సాయంకాలం హాయిగా గడపడానికి వీలుగా అక్కడక్కడ వనిలోకి ప్రాణెక్టుల్ద్వారా విహారస్థలాలు ఏర్పరచ బడతాయని రాజమండ్రి మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీ తాహార్‌లాల్ ఇక్కడొక పత్రికా ప్రకటించారు.

చిన్నపిల్లలు వాహనాలు ఆడుపాటలతో ప్రొద్దు పుచ్చడానికి రాజమండ్రి లయన్సు క్లబ్ వారిచే ఏర్పాటు చేయబడిన లయన్సు పార్కు, ఆటస్థలమునకు మొన్న సాయంకాలం శ్రీ తాహార్‌లాల్ ప్రారంభోత్సవంచేశారు.

క్లబ్బు అధ్యక్షులు శ్రీ కె. వి. చెరియన్ అధ్యక్షత వహిస్తూ అనువర్తన ప్రకారం అన్నీ జరిగితే వచ్చే నెలలోనే బీదల గృహమో గార్డు కడు క్లబ్బు ఒక అనువర్తిని ఏర్పాటు చేయబోతోందని చెప్పారు

ప్రారంభోత్సవం చేసిన శ్రీ తాహార్‌లాల్ క్లబ్ వారిని అభినందించారు.

కార్యదర్శి శ్రీ ఎస్. రామచంద్రరావు వందన సమర్పణ చేశారు. (వి. వి)

డాక్టర్ సూర్యభగవానులు అభినందన సభ

విజయవాడ, మే 23

మద్రాసు వారి డాక్టర్ డి.సూర్యభగవానులు ఇక్కడకు వచ్చిన సందర్భంగా 'ఆంధ్రప్రభ' సహాయ సంపాదకులు శ్రీ తొన్నలగడ్డ రాధాకృష్ణయ్యగారు నడమటలోని కిరోర్ భవనంలో అభినందనసభ ఏర్పాటు చేశారు. డాక్టర్ సూర్యభగవానులు మద్రాసులో మొట్టమొదట సినిమా నాణ్యతకను ప్రారంభించి, సినిమాపరిశ్రమ వ్యాప్తికి చేసినవారనీ. వైద్యరంగంలో మద్రాసు వాషర్‌మన్‌పేటలో సూర్యపార్మసీని స్థాపించి పేదలకు ఉచితంగా వైద్యసేవ చేస్తున్నారనీ, ఉత్తరమద్రాసుపౌరులు అయన ఏవలకు చిహ్నంగా "వైద్య పార్మాట్" బిరుదును యిచ్చి సత్కరించారనీ, ప్రముఖ నాటకకర్త రచయిత, స్వర్గీయ ఎస్. జి. అదార్య 'విద్యాలంకార్' బిరుదును యిచ్చారనీ శ్రీ రాధాకృష్ణయ్యగారు వివరించారు.

క్రీయతులు ఎమ్. సుబ్రహ్మణ్యం, వి. సుబ్బారావు, డి. హనుమంతరావు ప్రభృతులు కూడా తమ అభినందనలు తెలియజేశారు డాక్టర్ సూర్యభగవానులు స్థూలంగా జవాబు చెబుతూ తాను కృష్ణాజిల్లా, వెంట్రప్రగడ గ్రామానికి చెందినవాడనని, వైద్య, సాహిత్య రంగాల అభివృద్ధికి తాను కాయక స్థులా కృషి చేస్తూ పుండగలనని కృతజ్ఞతలు తెలిపారు.

పాలేరు - బిట్రగుంట సప్లయి ఛానల్‌లో 3 మైళ్ల పొడవు మేట

పాకల, మే 24

నెల్లూరుజిల్లా కందుకూరు తాలూకాలోని "పాలేరు-బిట్రగుంట సప్లయిఛానల్" 1959లో మొదలిడి, 1963 లో పూర్తిచేసి, 1964 లో నీళ్ళు వదలడం జరిగింది. ఈ ప్రాజెక్టు క్రింద బిట్రగుంట, కరికిపాయ, పాకల, పూళ్ళపాలెం, చింగినపల్లి గ్రామాదులలో సుమారు 5 వేల ఎకరాలు సాగుబడిలోనికి వచ్చింది.

అయితే ప్రాజెక్టు ముఖ్య భాగం మంచి. కాలవ 3 మైళ్ళు పొడవున మట్టి మేట వేసి పూడిపోయినది. ఆ మేటను తొలగించినదే ఈ సంవత్సరం కాలవ లోనికి నీళ్ళు ఎక్కువ కాని ఈ మేటను తీసివేయుటకు యూనిటుకు రూ 15/- మాత్రమే ప్రభుత్వం వారు ఇస్తున్నారు. ప్రస్తుతం పున్న కూలి రేట్లకు ఈ రేటు సీమాత్రం సరిపోనందున, కంట్రాక్టర్లు ముందుకు రావడంలేదు. ఒకవేళ వచ్చినా వని సక్రమంగా పూర్తి చేయక, అరకొరగా చేస్తున్నారు. ఈ రేట్లు ఎప్పుడో బ్రిటిషు హయాంలో నిర్ణయించిన రేట్లు

అందుచేత ఈ రేటును కనీసం రూ 15 మంది రూ. 25/కు హెచ్చించవలసిన అవసరం గలదు. ఈ సమస్యను ప్రభుత్వంవారు వెంటనే పరిశీలించి రేట్లను సవరించి ఈ మేటలను వెంటనే తొలగించవలెనని. ఈ సంవత్సరం నీటిలు పూర్తిగా దెబ్బతినగలవు.

ప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయ మహాసభకు హాజరైన అసంఖ్యాకమైన ప్రతినిధులు

ముత్తారంలో కమ్యూనిస్ట్ అభిమాని గడ్డివామి దగ్ధం

జనగాం, మే 26

వరంగల్లుజిల్లా జనగామతాలూకా ముత్తారం గ్రామంలో కమ్యూనిస్టుపార్టీ అభిమాని అయిన శ్రీ భూమి సోమయ్య అను రైతు గడ్డివాము, పెద్ద పశువులకొట్టం ఈ నెల 10 వ తేదీ అర్ధరాత్రి తగులబెట్టబడింది, పశువులు మేత కొట్టంవిలువ రు. 4000 కన్నా తక్కువ చేయదు.

ఈ నెల 9 వ తేదీన మామకోట పార్లమెంటు ఉప ఎన్నిక పోలింగు జరిగింది. ముత్తారం గ్రామము, కొడకండ్ల బ్లాకులో కమ్యూనిస్టుపార్టీకి బలమైన స్థానం కలదు. అనేక ఆటు, పోటులను తట్టుకుని కమ్యూనిస్టుపార్టీని రక్షించుకొనుటలో ఈ గ్రామానికి ప్రత్యేకత ఉంది. కమ్యూనిస్టుపార్టీచే బలపరచబడిన కమ్యూనిస్టు (మార్క్సిస్టు) అభ్యర్థికి ఎక్కువగా ఓట్లు పోలు కావటంతో స్థానిక కాంగ్రెసువాదులకు కంటగింపుఅయింది దీన్ని వారు సహించలేక పోయారు దానికి అనేక నీచమైన పద్ధతులు అనుసరిస్తున్నారనటానికి పోలింగు తర్వాత జరిగిన సంఘటనలే ప్రత్యక్ష తార్కాణాలు. గ్రామ సర్పంచు తులు తెలిసి ఉండినప్పటికీ ఎవరు తగల బెట్టింది తెలియదు" అనే సాకు తో పోలీసు వారు మౌనం వహించడమేగాక గ్రామములోని కమ్యూనిస్టు కార్యకర్తల్ని బెదిరిస్తున్నారు.

11 వ తేదీన కొట్టం, గడ్డివామితగలబెట్టబడిన విషయం పోలీసు పటేలుకు తెలియజేయగా ఆయన అవిషయం పోలీసు స్టేషనుకు తెలియపరచ నిరాకరించాడు, అందువలన స్వయంగా పోలీసుస్టేషన్‌కు దరఖాస్తు అందజేయబడినది. అలోజాకొడగండ్లపోలీసుస్టేషన్ ఎస్. ఐ. పున్నప్పటికీ హెడ్ కానిస్టబుల్ మరియొక పోలీసు కానిస్టబుల్‌సు వంగా. వారు కేవలం వందనామా చేసికొని వెళ్ళారు.

తిరిగి 15 వ తేదీన పోలీసు ఎస్. ఐ. తన బలగంతో ముత్తారం వచ్చి, 6 వ తేదీన పోతరాజు నర్సయ్య అను కాంగ్రెసు కార్యకర్తపై చేయి చేసుకున్నారనే సాకుతో కమ్యూనిస్టు కార్యకర్తలగు కూనూరు లక్ష్మీనర్సయ్య, గంగపురం నర్సయ్య, వీరమళ్ళ యాదగిరి, బండి మల్లయ్య అనువారలను నిలవమని స్థానిక కాంగ్రెసువాదుల ఎదుట ఇష్టమొచ్చినట్లు బూతులు తిట్టారు, అర్జునసేయున్న గ్రామ పంచాయితీ సర్పంచ్‌ను రక్షణ నిమిత్తం నల్ల క్రింద జైలుకు పంపిస్తామని బెదిరించాడు పోలీస్ కానిస్టబుల్స్‌కూడా నోటికి వచ్చినట్లు బూతులు తిట్టారు, తర్వాత పై వారి ఒత్తిళ్ళకు 200 పూచీ తీసుకుని వదలివేసినారు.

ఇక తగులబెట్టిన వారెవరో అయన కనీసం అరాతీయనైనా ప్రయత్నించలేదు, పైగా 110, 106 సెక్షన్స్ క్రింద కేసులు పెడతామని స్థానిక కమ్యూనిస్టు కార్యకర్తల్ని బెదిరిస్తున్నారు

ధవళేశ్వరంవద్ద గోదావరిపైబ్యారేజ్

రాజమండ్రి, మే 24

ధవళేశ్వరంవద్ద ఆనకట్ట పీటలవారిన దృష్ట్యా వెంటనే బ్యారేజి నిర్మాణం కొనసాగించాలని కోరుతూ రాజమండ్రి పట్టణ యువజన మహాసభ తీర్మానించింది.

రాజమండ్రి పట్టణ యువజన సంఘ 7 వ వార్షిక మహాసభ నిన్న పొట్టి శ్రీరాములు గ్రంథాలయంలో శ్రీ మజ్జి సూర్యారావు అధ్యక్షతను జరిగింది

శ్రీ వరదా బ్రహ్మానందంస్వాగతంచెప్పారు.

జిల్లా సంఘ కార్యదర్శి శ్రీ అంబళ్ళ సూర్యారావు జండా ప్రతిష్ఠాపన చేశారు.

పట్టణ యువజనసంఘ కార్యదర్శి శ్రీ నర్సారావు చెల్లారావు కార్యదర్శి వివరికను ప్రవేశపెట్టి ఇంతవరకూ పట్టణంలో చేయుమంది సభ్యులు వివిధ ప్రాంతాలలో సభ్యులుగా చేరారని, తమసభ్యత్వం చేర్పించు బరం రోజులలో జరిగిందనీ. ఇది దాలా అపూర్వమనీ అన్నారు. రోడ్డు రైలుబ్రిడ్జి పాడవడం రాజకీయ భేదాలు లేకుండా కృషిచేసి పాడించినందుకు అభినందనలు తెలిపారు.

మహాసభకు పట్టణంలోని పలుప్రాంతాల నుండి సుమారు200 ప్రతినిధులు హాజరైనారు.

జిల్లా యువజనసంఘ అధ్యక్షుడు శ్రీ జె. బ్రహ్మానందంగారు సభను ప్రారంభించారు.

పట్టణంలోని వివిధ సమస్యలు, యువజనులు నిర్వహించిన కర్తవ్యంపై శ్రీయుతులు ఎన్. వి. చౌదరి, కొయ్యల అప్పారావు, గార్లంక ముత్యంరాజు, పడాల రామారావు, వరదా బ్రహ్మానందం, జంపా తుండ్రరావు, అంబళ్ళసూర్యారావుప్రభృతులు ప్రసంగించారు.

అనంతరం నూతన సంవత్సరానికి పట్టణ యువజన సంఘానికి ఈ క్రింది నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

శ్రీయుతులు కొయ్యాన అప్పారావు అధ్యక్షులు, ఎన్. వి. చౌదరి, ఎన్. డి. టి. ప్రసాదరంగారావు ఉపాధ్యక్షులు, నర్సారావు చెల్లారావు ప్రధాన కార్యదర్శి. కొట్టాపు లక్ష్మణస్వామి తుంగరాల నాయుడుగారలు సహాయ కార్యదర్శులు, మజ్జి సూర్యనారాయణ కోశాధికారి మరి 28 మంది కార్యవర్గ సభ్యులు.

రాజమండ్రి పట్టణానికి సంబంధించినంత వరకూ పుష్కరాలపేట ప్రజలకు కోనాల నూకరాజు రోడులో వెంటనే ఇండ్ల స్థలాలను ఇవ్వాలనీ, 26 వ వార్డులో కబేళా పాయిఖానా, శవ పరీక్ష కేంద్రాన్ని వెంటనే తొలగించాలనీ. వీటి ఎద్దడి ప్రాంతాలకు నీటిలారీలను అదనంగా సప్లయి చేయాలనీ, యువకులకు రాత్రి పాఠశాల, రాజకీయ తరగతులు నడపాలనీ: పట్టణ పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచి, ఇన్సిన్‌పేట, అర్యాపురం వగైరా ప్రాంతాలలో దోమల నివారణను జరపాలనీ, రాజమండ్రిలో స్త్రీల కళాశాలను నిర్మించాలనీ: మునిసిపాలిటీవారు ఇన్సిన్‌పేటలోగ్రంథాలయం స్థాపించాలనీ తదితరమైనవాటిని పేర్కొంటూ ఒక సుదీర్ఘ తీర్మానం చేశారు.

జిల్లామహాసభకు 60 మందినెన్నుకున్నారు.

అటవీశాఖ ఉద్యోగుల అక్రమం

కొల్లాపురం, మే 24

ఈ నెలా 10 వ తేదీన మహబూబ్‌నగర్ జిల్లా కొల్లాపురం తాలూకా రాయవరం అడవి కోపులు బర్నింగ్ పెట్రోలియల్ వేలము చేయగా రు 250/-లకు వట్టి చిన్నారెడ్డిపేర ముగిసినది. పన్నుతోసహా 258-13 న. పై. చెల్లించవలసి పొందబడింది. ఆపేరు మామూలు రు. 20/లు ముట్టిన తర్వాత అనుమతి పత్రం ముట్టింది అనుమతి పత్రాన్ని తీసుకొని లింగాల సదర్ అమీన్ దగ్గరికి వెళ్లితే రు 200 లు మామూలు చెల్లించిన తర్వాతనే కాని పంపకం చేయటము టట్టిలు జారీచేయటము జరుగునని చెలిపిన్నారనీ, డబ్బు లేనందువల్ల కోపగించి ఆ కర్రెలన్నీ అడవిలోనే విడిచిపెట్టి రావలసి వచ్చిందని వేలము సందర్భములో పిలిపించిన కర్రెలాతుడు పలురకాల అడవిలో పోయి చూచుకొంటే దాని వ్యత్యాసముందనీ తెలుపుతూ వీటిని విధించి తక్షణం దర్శ తీసుకోవాలని మహబూబు నగర్‌జిల్లా నాగరకర్నూలు డివిజన్ డి. యస్. ఒ. శ్రీ వడ్డి చిన్నారెడ్డిగారు అర్జీ పంపుకొన్నారు. (వి. వి.)

నర్సాపురం రాజకీయ పాఠశాల

నర్సాపురం, మే 24

నర్సాపు గోదావరిజిల్లా నర్సాపురంలో రాజకీయ తరగతులు మే నెల 17, 18 తేదీల్లో జరిగాయి. సిద్ధాంత విభేదాలపై శ్రీ వి. వి. గోపాలరాజుగారు మాట్లాడారు. ప్రతీకోజు 20 మంది చొప్పున సభ్యులు-పాసుకూతినవారు హాజరైనారు.

సూర్యాపేట హోటలు వర్కర్సు పికెటింగ్

సూర్యాపేట, మే 23

నల్లగొండ జిల్లా సూర్యాపేట రవీంద్రభవన్ హోటలు పొప్రయిటర్ శ్రీ గవ్వా శేషవరెడ్డి క్రమ దర్శలకు నిరసనగా మే 23 వ తేదీన హోటలుకు ఎదురుగా పికెటింగు ప్రారంభించారు.

సభలు - సమావేశాలు

డా॥ రాజారావు అర్జు రియేటర్సు ద్వితీయ వార్షికోత్సవము రాజమండ్రిలో జూన్ 6 వ రాత్రి 9 గంటలకు టూపేటలో జరుగుతుంది

అధ్యక్షులు: డా॥ శ్రీ కె. వి. చెరియన్ ప్రారంభకులు: శ్రీ మారిశెట్టి నాగేశ్వరరావు (ప్రముఖ రచయిత, రాజమండ్రి), వక్తలు. నాట్యాచార్య శ్రీ నాట్యాచార్యులు, శ్రీ పిచ్చిక శ్రీశైలం (ప్రముఖ నాటకరచయిత, రాజమండ్రి) శ్రీ అశ్వత్థ నాగరాజు.

అర్ధరాత్రి గం॥ 10-30 లకు సమాజ సభ్యులచే "రాజీవం"(నాటిక) ప్రదర్శింపబడుతుంది శ్రీఅలు రామలింగయ్యగారిని సన్మానించుటకు ప్రయత్నాలు జరుగుతున్నవి,

ఇంటర్మీడియేట్ కోర్సును పునరుద్ధరించాలి

[శివపేతరువాయి]

కృతార్థులకొదాలంటే అంతరేలికైన విషయం కాదు.

ఇంటర్ మీడియట్ కోర్సును రద్దుచేసి మూడేండ్లకోర్సును అమలు జరపటం వలన విద్యాప్రమాణం దాలవరకు తగ్గిపోయిందని గట్టిగా చెప్పవచ్చు. రెండేళ్ల డిగ్రీకోర్సులో ఒక Subject ను ప్రధానముగా తీసుకొనడము మిగిలిన రెండూ Subsidaris గా తీసుకొనడముజరిగేది. అ పద్ధతివలన విద్యార్థి ఒక ప్రత్యేక Subject మీద శ్రద్ధ తీసుకొనడమూపిపులముగా అర్థము చేసుకొనడము జరిగేది. అ-తేకాకుండా ప్రధానమైన సబ్జక్టును పూర్తిగా అర్థము చేసికొనుటకు పట్టిడిగ్రీ కోర్సుకెగిసి పై విధానమువలన ఒక సబ్జక్టును సంపూర్తిగా విద్యార్థి మననముచేసికొని పరిజ్ఞానము పొందుటకు అవకాశము ఎక్కువకలదు మూతన విజ్ఞాపనలు మూలమున ఇంటర్‌మీడియట్ కోర్సును రద్దు చేయుటను మూడేండ్ల డిగ్రీ కోర్సును ప్రవేశపెట్టడమువలన పై విధానము మారిపోయింది. ఇప్పటి విధానము వలన విద్యార్థి ఏసబ్జెక్టులోనూ నిష్ణాతుడుకుటకు అవకాశము లేదు. ఏ విషయములోను సంపూర్ణ పరిజ్ఞానమునుపొందలేడు. కాబట్టిమూడేండ్లడిగ్రీ కోర్సును మార్చి తిరిగి ఇంటర్ మీడియట్ కోర్సును ప్రవేశపెట్టవలసిన ఆవశ్యకత నేడు దాలవరకు కలదు.

రెండవ ముఖ్యవిషయము భాషా సమస్య. అనతికాలములో భాషను అర్థము చేసుకొని, ఆ అర్థము చేసుకొన్న భాషలో భావము లను తదిని ఉన్నత శ్రేణిలో కృతార్థులవ్వడము సాధ్యమైన విషయమే మీ కాదు. భాషను నేర్చుకోవడానికి, ఆ నేర్చుకొన్నదానిని తిరిగి ప్రకటించుటకు కాలవ్యవధి కావలయును. ఇంటర్‌మీడియట్ కోర్సు రెండు సంవత్సరములు, కనుక మొదటి సంవత్సరములో విద్యార్థి భాషను అర్థము చేసుకోవడానికి దాలవరకు ప్రయత్నించేవాడు. భాష అర్థము అయ్యాక విషయము గ్రహింపదడము చాల తేలిక. అటు చాల మందికి భాషాపరిజ్ఞానము లేకనే పరీక్షలో తప్పుతున్నారు. విద్యాకాదుడు. ముఖ్యముగా భాష నేర్చుకోవడానికివిద్యార్థులకు తగినవ్యవధి ఇవ్వాలి. అందుకుకుదాలవరకు ఇంటర్‌మీడియట్ కోర్సు విద్యార్థులకు అనుకూలంగా వుండెడిది. కానినేట P U. C. కోర్సులో ఇటు భాషను అర్థం చేసుకొని, అటు పాఠ్యాంశములను చదువుట చాల కష్టముగా వున్నది. కాబట్టి భాషా సమస్యను దృష్టిలో పెట్టుకొన్నట్లయితే ఉన్నత పి. యు. సి. కోర్సును రద్దుచేయువలయును.

తదుపరి డిగ్రీలోనూని చూచినట్లయితే ఈరోజు పి. యు సి. కి పి ఎలాగా లేదు ఉద్యోగార్హత విషయములో పి. యు. సి. చదివినా ఒకటే. ఎస్. ఎస్. ఎల్. సి. చదివినా ఒకటే. కాని ఇంటర్‌మీడియట్‌కు ఒక స్థానం (స్థాయిద్దు) అంటూ వుండడము వలన ఉద్యోగ విషయాలలో కూడ

సరిహద్దు వివాదాల్లో అన్యుల జోక్యం వాంఛనీయం కాదు'

బెంగుళూరు సభలో శ్రీ కృష్ణమీనన్ ప్రసంగం

బెంగుళూరు, మే 26

భారత-చైనా వివాదంలోగాని, భారత పాక్ వివాదంలోగానీ అన్య దేశాల జోక్యం వాంఛనీయం కాదు అని శ్రీ వి. కె. కృష్ణమీనన్ నేడు కాంగ్రెస్ భవనంలో జరిగిన నెహ్రూ ప్రభను వర్ధంతి సభలో చెప్పాడు.

భారత పాక్ వివాదాన్ని మధ్యవర్తి తీర్పుకు అప్పగించడం తగదు. అందువల్ల దేశ సమగ్రతకు భంగం వాటిల్లే ప్రమాదం వుంది. పాకిస్తాన్ చైనాలు ఆక్రమించిన భూభాగాలను మనం తిరిగి రాబట్టుకోవాలి అని ఆయన అన్నాడు

సంప్రతింపులు జరపాల్సివస్తే దెయ్యంతో నైనాసరే మనం అందుకు సిద్ధమే. అంతేకాక శత్రువుకు లొంగుబాటు అనే ప్రాతిపదికమీద మాత్రం సంప్రదింపులు కూడదు, అని ఆయన అన్నాడు.

ఐ. రా. స. వలస వ్యవహారాల కమిటీ బాధ్యత

భారత ప్రతినిధి సూచన

లిస్బాన్, (పోర్చుగీస్) మే 26

అంగోలా, మొజాంబిక్, పోర్చుగీస్ గినీలలోని వలసపాలనా సమస్యల పరిష్కారానికి ఐ.రా.స. వలస వ్యవహారాల పరిశీలనాకమిటీ తనంతటతాను పూనుకోవాలని, భారతప్రతినిధి నాత్వార్‌సింగ్ అన్నాడు.

పోర్చుగీస్ వలస పాలన రూపుమాపి పోయేవరకు కమిటీ తన ప్రయత్నాలను విడనాడరాదని హెచ్చరించాడు.

పోర్చుగీస్ వలసలలో వలస పెత్తనం అనేది అత్యంత హేయమయిన నీచవర్తనకిలో అమలు జరుగుతోందన్నాడు. పైపెచ్చు ఆఫ్రికాలో మటనలు అందరికీ ఆందోళన కలిగిస్తున్నాయని అన్నాడు.

ప్రస్తుతం జరుగుతున్న ఈ కమిటీ సమావేశానికి రాజకీయ, సామాజిక గల దన్నాడు.

జాంబియా చేరువలోనే నేళ్ళమీద లెక్కపెట్టగలిగిన కొద్దిమందివిదేశీయులు తమ్మవ్యక్తిని తమ గుప్పెటలో పెట్టుకున్నారని. ఆ దేశము లో 40 లక్షలమంది ప్రజలకు ప్రాథమిక హక్కులు మృగ్య మయ్యాయని అన్నాడు.

జాంబియా అధ్యక్షుడు కెన్నెత్ కౌండా శనంగిస్తూ, మాటల కిట్టిపెట్టి అందరం కార్యాచరణ ప్రారంభించవలసిన తరుణం వచ్చిందన్నాడు.

సోవియట్ ప్రతినిధి హెచ్చరిక

దక్షిణాఫ్రికా, పోర్చుగల్, రొడీషియాలకు కలిసి దక్షిణాఫ్రికాలో 'సైనిక వలసకూటమిని' ఏర్పరచడానికి ప్రయత్నం ఒకటి జరుగుతోందని సోవియట్ విదేశాంగశాఖ డిప్యూటీ మంత్రి జాకోబ్ మల్లిక్ హెచ్చరించాడు తూ సైనిక వలస కూటమి సృష్టికి అమెరికా బ్రిటన్ పూర్తి వత్తాసుకలదని తెలిపాడు

నియత్నాం, కాంగో డొమినికన్ రిపబ్లిక్ లలో అమెరికా సామ్రాజ్యవాద దుర్యోధనం తుండిందాయి. దక్షిణ రొడీషియా శ్వేతజాతి పాలాని స్మిత్ క్రమంగా ఒలాన్ని సమకూర్చుకోవడానికి బ్రిటన్ అవకాశ మిస్తున్నదని తెలిపాడు.

తర్వాత బ్రిటన్, అమెరికాల ప్రతినిధులు మాట్లాడుతూ, కమిటీ సమావేశాన్ని ప్రదారంగా రక్షా ప్రతినిధి వినియోగించుకుంటున్నారని విమర్శించాడు

ఆఫ్రికా జాతీయ సంస్థల విజ్ఞప్తి

ఐ. రా. స. వలస వ్యవహారాల కమిటీ సమావేశ సందర్భంలో తాము చెప్పే విషయాలను కమిటీ వినాలని కోరుతూ రొడీషియా జాతీయ విముక్తి ఉద్యమ సంస్థ, తదితర విముక్తి ఉద్యమ సంస్థలు నేడు కమిటీకి విజ్ఞాపనలు పంపాయి.

ఈ విజ్ఞాపనలు కమిటీ నియమించిన ఉప సంఘం పరిశీలిస్తుందని సమావేశానికి అధ్యక్షత వహిస్తున్న మాలి ప్రతినిధి తెలిపాడు.

పాక్ దురాక్రమణను ఖండిస్తూ ముస్లిముల తీర్మానం

కలకత్తా, మే 26

ఇక్కడకు 25 మైళ్ళ దూరంలో వున్న తిరుదంగడి అనేచోట వివిధ రాజకీయ పార్టీలు ముస్లిముల సమావేశం నిన్న జరిగింది. రాన్ కచ్ ప్రాంతంలో పాకిస్తాన్ దురాక్రమణను ఖండిస్తూ ఈ సమావేశంలో తీర్మానించారు

ఆంధ్రప్రదేశ్ కౌల్దారీ చట్టం

రాష్ట్రపతి ఆమోదం

న్యూఢిల్లీ, మే 26

ఆంధ్ర ప్రదేశ్ (ఆంధ్రప్రాంతం) కౌల్దారీ సవరణ బిల్లు (1965) కు నేడు భారత రాష్ట్రపతి తమ ఆమోదాన్నిచ్చారు.

తాతా ఉక్కు ఫ్యాక్టరీలో పేలుళ్లు

తాత్కాలికంగా కర్మాగారం మొత్తం మూత

జంషెడ్‌పూర్, మే 26

తాతా ఉక్కుకర్మాగారానికి చెందిన కోక్ బట్టీలో నిన్నరాత్రి వరుసగా మూడుసార్లు పేలుడు సంభవించింది అందటితో కర్మాగారం మొత్తాన్ని మూసివేశారు.

ఈ పరిణామ పరిసరాల్లోనే నిన్నరాత్రి ఒక అగ్ని ప్రమాదం జరిగింది. దానికీ, యీ పేలుళ్ళకూ ఏదో సంబంధం వుండవచ్చు నని ఊహిస్తున్నారు.

అత్యవసరం యేర్పడితే పెద్దగా లేదని కంపెనీ అధికారులు ప్రకటించారు.

పేలుడుకు కారణ మేమిటనే విషయం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఈ పేలుళ్ళ సందర్భంలో యిద్దరు అపెండర్లు వల్లంగా గాయపడ్డారు. వారు అసువత్రిలో చికిత్స పొందుతున్నారు.

'కేరళలో బియ్యం రేషన్ పెంచాలి'

శ్రీ గోవిందన్ నాయర్ డిమాండు

తిరువనంతపురం, మే 26

కేరళ రాష్ట్రంలో ప్రస్తుతం తలసరి యిస్తున్న 6 ఔన్సుల రేషన్ బొత్తిగా సరిపోదు. ఆ మొత్తాన్ని 12 ఔన్సులకు పెంచాలి. బహిరంగ మార్కెట్లో బియ్యం అమ్మకం రద్దును కూడా అదుపులో పెట్టాలి. అని భారత కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ యం. యన్. గోవిందన్‌నాయర్ యీరోజు ఇక్కడ జరిగిన ఒక పత్రికా గోష్ఠిలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు.

కేరళ రాష్ట్రంలో పాగుకు లాజీ అయిన భూమి సంతతిని గరిష్ఠ మోతాదులో పాగుచేస్తున్నారు. గరిష్ఠస్థాయిలో సంట వందేస్తున్నారు అయినా యీ రాష్ట్రం తడుసుప్రాంతం. అందుకని యీ రాష్ట్రానికి ఆహారం సరఫరా చేయవలసిన బాధ్యత ప్రభుత్వానిదే. దక్షిణాది అహార మండలాన్ని పునరుద్ధరించి స్వేచ్ఛగా రవాణాను అనుమతించినంత మాత్రాన యీ రాష్ట్రంలో బియ్యందర తగ్గుతుందనే నమ్మకం యేమీ లేదు, గత అనుభవం వుండనే వుంది అని ఆయన అన్నాడు.

ఊటీలో అబ్దుల్లా సంచార స్వేచ్ఛ

మద్రాసు ప్రభుత్వానికి యిబ్బందిగా వున్న వైనం

మద్రాసు, మే 26

షేక్ అబ్దుల్లాను ఉదక మండలం నుంచి కొత్తగా శెలవుకు మార్చే విషయం తమకు శేంద్రం నుంచి యింత వరకు ఎలాంటి ఉత్తర్వు రాలేదని మద్రాసు రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నేడు పత్రికలవారికి చెప్పారు

ఉదకమండలం మున్సిపల్ ప్రాంతంలో ఆయనను స్వేచ్ఛగా తిరగనివ్వడం ఏమంత కార్యం కాదనీ. ఆయనను పేలం జిల్లాలో 4000 అడుగుల ఎత్తువుంచే ఒక కొండపై కి మార్చడం బాగుంటుందని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి సూచించినట్లు తెలుస్తున్నది.

శ్రీ శరద్రామ్, కళారమితి అధ్యక్షుడు శ్రీ యడవల్లి సుబ్రహ్మణ్యంగారి అధ్యక్షతన కనిలేశ్వరపురంలో ఈ నెల 28 న శ్రీమతి జనవపూర్ణమ్మ సంతాప సభ జరిగింది.

డొమినికన్‌లో అమెరికా జోక్యం అశాంతికి మూలం

ఫ్రెంచి ప్రభుత్వ స్పష్టీకరణం

పారిస్, మే 26

డొమినికన్ రిపబ్లిక్‌లో అమెరికన్ సైన్యాల ఉనికి అక్కడ అశాంతి విస్తరణకు కారణం. ప్రపంచ శాంతికి భంగకరం. అని ఫ్రెంచి ప్రభుత్వం నేడిక్కడ ప్రకటించింది

ఫ్రెంచి మంత్రివర్గం నేటి అత్యవసర సమావేశం ముగిసిన వెంటనే, సమాచార శాఖ మంత్రి యీ ప్రకటనను అధికారరీత్యా వెల్లడి చేశాడు.

ఈ ప్రకటనలో అమెరికా పేరెత్తకుండా విదేశ జోక్యం అని మాత్రం స్పష్టంగా పేర్కొనడం జరిగింది.

కొల్పే విషయమై సిద్ధమైన ప్రతిపాదనలను ఈ ప్రతినిధివర్గం చేస్తుంది. ఈ పరిశ్రమలో ఎక్కువ భాగం ప్రభుత్వ రంగంలోనూ, సహకార రంగంలోనూ నెలకొల్పబడతాయి.

ఈ ప్రతినిధివర్గం ఢిల్లీ, హైద్రాబాద్‌లలో నర్యటించి దర్శనం జరిపిన విషయం పాఠకులకు విదితమే. మద్దసు భద్రపరచే విషయంలో భారతీయ సాంకేతికులను యుగోస్లావియాలో శిక్షణ యివ్వగలమని ఈ ప్రతినిధి వర్గం పేర్కొన్నది.

యుగోస్లావియా వాణిజ్య ప్రతినిధులు మద్రాసు రాక

మద్రాసు, మే 26

యుగోస్లావియా పారిశ్రామిక ప్రతినిధివర్గం హైద్రాబాద్‌నుండి నేడిక్కడికి వచ్చింది.

ఈ బృందంలో సాంకేతిక నిపుణులు, వాణిజ్యవేత్తలు, ఇంజనీర్లు మొత్తం తొమ్మిది మంది ఉన్నారు

ఈ ప్రతినిధివర్గ నాయకుడూ యుగోస్లావియా వాణిజ్యమండలి అధ్యక్షులూ అయిన డుశానిక్ నేడిక్కడ విమానాశ్రయంలో పత్రికలవారితో మాట్లాడుతూ పేలంలోనూ, బెల్గూరులోనూ వంద్లు విద్యుదీకరణ యంత్రాగారాలను నెలకొల్పే విషయమై తమ ప్రతినిధి వర్గం మద్రాసు ప్రభుత్వంతోనూ, ప్రయివేటు పారిశ్రామిక వేత్తలతోనూ చర్చలు జరుపుతూందన్నారు

జాతీయ యంత్రపరికరాల ఉత్పత్తి, రక్షణ తయారుచేసే యంత్ర సామగ్రి, పాలు విద్యుదీకరణ చేసే యంత్రాలు, దర్శ పరిశ్రమకు ఉపకరించే యంత్రాలను ఉత్పత్తిచేసే ఫ్యాక్టరీలు నెలకొల్పే విషయమై సిద్ధమైన ప్రతిపాదనలను ఈ ప్రతినిధివర్గం చేస్తుంది. ఈ పరిశ్రమలో ఎక్కువ భాగం ప్రభుత్వ రంగంలోనూ, సహకార రంగంలోనూ నెలకొల్పబడతాయి.

ఈ ప్రతినిధివర్గం ఢిల్లీ, హైద్రాబాద్‌లలో నర్యటించి దర్శనం జరిపిన విషయం పాఠకులకు విదితమే. మద్దసు భద్రపరచే విషయంలో భారతీయ సాంకేతికులను యుగోస్లావియాలో శిక్షణ యివ్వగలమని ఈ ప్రతినిధి వర్గం పేర్కొన్నది.

గుంటూరులో పాకల నిర్మూలన హైకోర్టు స్టే

గుంటూరు, మే 26

గుంటూరు ఆనందతీర్థ అగ్రహారం దేవస్థానం మాన్యంలోని ఇండను పీకివేసే ప్రయత్నాన్ని నిలుపుదల చేస్తూ హైకోర్టు ఉత్తర్వు చేసింది.

ఆనందతీర్థ అగ్రహారం దేవస్థానం మాన్యంలో వున్న ఇండను పీకివేయడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలిసి దీనిపై హైకోర్టులో రిట్ దాఖలు చేయబడింది. దీనిపై హామీ పీకివేతను నిలుపుదల చేయవలసినదిగా హైకోర్టు ఉత్తర్వు చేసింది.

భారత పథకాలకు ఆర్థిక సహాయానికై కువాయత్ అంగీకారం

కువాయత్, మే 26

భారతదేశ అభివృద్ధి పథకాలకు ఆర్థిక సహాయం చేసేందుకుగాను కువాయత్ సూత్రప్రాయంగా అంగీకరించిందని కువాయత్ దినపత్రిక 'టైమ్స్' నేడు తెలియజేసింది.

భారత ఉపరాష్ట్రపతి శ్రీ జాకీర్ హుసేన్ జరిపిన విషయం పాఠకులకు విదితమే.

హానోయ్ పరిసరాల్లో అమెరికా విమాన దాడులు

సైగాన్, మే 26

అమెరికా నౌకాదళానికి సంబంధించిన కొన్ని విమానాలు నిన్న రాత్రి హానోయ్‌కి 100 - 125 మైళ్ళ దూరం వరకు వెళ్ళి ఇనేచోట్ల దాడులు చేశాయి.

హానోయ్‌కి దక్షిణంగా 120 మైళ్ళ దూరంలో మూడు లారీలపై యీ విమానాలు రాకెట్లు 20 యం. యం. పిరంగులు ప్రేల్చి రెండింటిని ధ్వంసం చేశాయని యిక్కడ ప్రకటించారు.

మరోచోటగూడా యిదే విధంగా ఒకలారీ లక్ష్యంపై యీ విమానాలు దాడిచేశాయి. ఇక్కడ టూమిపైనుంచి విమాన విధ్వంసక పిరంగులతో ఎదురు కాల్పులు జరిగాయి

సైగాన్ సైనికుల వధ

హాంకాంగ్, మే 26

ఈ నెల 11 వ తేదీన ఒకే ఒక రోజున హాంగ్‌మా అనే సైనిక స్థావరంపై జరిపిన దాడిలో వియత్కాంగ్ గెరిల్లాలు 1,361 మంది సైగాన్ సైనికులను, మరో 26 మంది అమెరికన్లనూ హతమార్చినట్లు వియత్నాం వార్తాసంస్థ నేడిక్కడ తెలియజేసింది.

అమెరికన్ వియాలవారు తమ సైనికులు 14 మంది, సైగాన్ ప్రభుత్వ సైనికులు మరో 142 మంది మృతులే ఆ పోరాటంలో చనిపోయారని ప్రకటించుకున్నారు.

అమెరికానుండి అదనపు సైన్యం

సైగాన్, మే 26

దక్షిణ కొరియా 6 వారాల్లో అమెరికా నుండి మరికొంత అదనపు సైనిక బలగం దిగుమతి కావచ్చునిక్కడ అమెరికన్ సైనికారోహులు చెబుతున్నారు. అయితే ఇంత సంఖ్యలో సైనికులు వస్తారని చెప్పడంగాని, వచ్చిన సమాచారం వస్తుందనిగాని తాము చెప్పలేమని వారు అంటున్నారు.

నూనె గిడ్డంగులపై విమానదాడులు

అమెరికన్ విమానాలు ఈ రోజు ఉత్తర వియత్నాంకు చెందిన ఒక రాడార్ కేంద్రంపైనా మరికొన్ని నూనె గిడ్డంగులపైనా దాడిచేశాయి ఈగిడ్డంగులపై బిన్నకూడా దాడులుజరిగాయి.

ఎర్నాకుళం జిల్లాలో నెహ్రూ స్మారకనిధి

ఎర్నాకుళం, మే 26

నెహ్రూ స్మారకనిధికి ఎర్నాకుళం జిల్లాలో 8 లక్షల రూపాయలు వసూలు చేయాలని నిర్ణయించారు. ఈ మొత్తాన్ని జూన్ 7 వ తేదీనాటికి పూర్తి చేయాలనికూడా నిర్ణయ జరిగింది.

అంకాలేశ్వర్ నూనె గుల ఉత్పత్తి పెరుగుదల

బరోడా, మే 26

అంకాలేశ్వర్ నూనెగుల నుండి దొందాయిలోని నూనెశుద్ధి కర్మాగారానికి నేడు నుండి నూటికి 50 వంటలు అదనంగా క్రూడాయిల్ సరఫరా చేస్తారు.

ప్రస్తుతంఅంకాలేశ్వర్‌నుండి 2250టన్నుల క్రూడాయిల్ దొందాయి నూనె శుద్ధి కర్మాగారానికి చేరుతున్నదని ఇకముందు దీనిని 3,300 టన్నులకు హెచ్చిస్తారని నూనె సహజవాయువుల కమిషన్ పశ్చిమ ప్రాంత జనరల్ మేనేజరు వీ దీక్షిత్ పత్రికలవారితో చెప్పారు.

ఈ నూనె రవాణాకై రైల్వే శాఖవారు మూడురైళ్ళ వాగన్లు కేటాయించారు.

అంకాలేశ్వర్ నూనెగులలో ఉత్పత్తి పెరిగిందని చెబుతూ వచ్చే అక్టోబరు నాటికి ఇది ప్రతి నిత్యమూ 5 వేల టన్నులు ఉత్పత్తి చేయగలదని అన్నారు.

గుజరాత్ నూనెశుద్ధి కర్మాగారం

గుజరాత్ నూనెశుద్ధికర్మాగారంప్రథమ దశ ఆకన్నుటానికి పూర్తిఅయిపోతుందని రావిస్తున్నారు. ఇది పూర్తిఅయిన తర్వాత ఈ కర్మాగారానికి ప్రతిరోజూ 2000 టన్నుల క్రూడాయిల్ అవసరమని ఈ అవసరాన్ని తీర్చడానికి సర్వసన్నాహాలూ పూర్తి అయినాయని చెప్పారు అంకాలేశ్వర్ నుండి గుజరాత్ నూనెశుద్ధి కర్మాగారానికి పైప్ లైను కూడా సిద్ధంగా వుందన్నారు.

3225 బస్తాల ధాన్యం దొంగ నిల్వల స్వాధీనం

మదురై, మే 26

మదురై బియ్యం మిల్లులలో 80 వేల రూపాయలకు పైగా విలువ చేసే 3226 బస్తాల దొంగ ధాన్యం నిల్వలను పట్టుకున్నారు.

నిన్న మదురై రెవిన్యూ డివిజనల్ అధికారి హఠాత్తుగా దాడి జరిపి ఈ ధాన్యం నిల్వలను స్వాధీనం చేసుకున్నారు.

ఇదే దశలో 925 బీరువా కిరసనాయిల్ దొంగ నిల్వలనుకూడా పట్టుకొన్నారు.

పోటీపార్టీ సభ్యుని హెబియస్ కార్పస్ పిటిషన్ తీర్పు వాయిదా

అల్లాహాబాద్, మే 26

అల్లాహాబాద్ పోటీ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ అంబికా ప్రసాద్ మిశ్రా పెట్టుకున్న హెబియస్ కార్పస్ పిటిషన్‌పై అల్లాహాబాద్ హైకోర్టు డివిజన్ బెంచి నేడు తీర్పు వాయిదా వేసింది.

శ్రీ మిశ్రాను 1964 డిసెంబరు 31 న దేశరక్షణ చట్టంక్రింద డిటైన్ చేశారు.

శ్రీ మిశ్రా తనను డిటైన్ చేయడం అక్రమమని తన పిటిషన్‌లో తెలుపుకున్నారు.

పాక్ విమానాలచే భారత గగన సీమాతిక్రమణ

ప్రతినిత్యమూ సాగుతున్నట్లు వెల్లడి

న్యూఢిల్లీ, మే 26

ఏప్రిల్ 1 వ తేదీ నుండి మే 18 వ తేదీ లోపల పాకిస్తాన్ 84 సార్లు భారతగగన పరిధిని అతిక్రమించిందని నే దిక్కడ అధికార సమాచారం తెలుపుతున్నది.

పాకిస్తాన్ ప్రతినిత్యమూ భారత గగన సీమను అతిక్రమిస్తూనే వున్నాయి.

మే 18 వ తేదీన భారత గగనసీమను అతిక్రమించినందుకు భారత ప్రభుత్వం మరొక నిరసన పత్రాన్ని పాకిస్తాన్ కు పంపింది. ఈ కవ్వింపు ఉల్లంఘనను పాక్ ప్రభుత్వం వెంటనే నిరసించాలని ఈ పత్రంలో కోరింది.

పంజాబ్ రాష్ట్రంలోని అమృతసర్ జిల్లా ప్రాంతంలో పాక్ విమానాలు భారత గగన సీమను అతిక్రమించాయి.

ఇటీవల జరిగిన మరొక ఉల్లంఘనలో రాజస్థాన్‌లోని బార్‌మెర్ ప్రాంతంపై మూడు మైళ్ళ లోపలకు పాక్ విమానాలు అక్రమంగా ప్రవేశించాయి.

ఒకేరోజు అనేకమార్లు భారత గగనసీమను పాకిస్తాన్ విమానాలు ఉల్లంఘించిన సందర్భాలు కూడా అనేక మున్నాయి.

ఉదాహరణకు ఏప్రిల్ 29వ తేదీన నాలుగు సార్లు మే 1 వ తేదీన మూడు నుండి ఐదు సార్లు. యిలాంటి ఉల్లంఘనలు జరిగాయి.

పాకిస్తాన్ తనదుశ్చర్యలనుకప్పి పుచ్చుకోడానికి పాకిస్తాన్ గగన తలాన్ని భారతవిమానాలు ఉల్లంఘిస్తూయంటూ పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నదని అధికారవర్గాల వారు నేడు చెప్పారు. అయితే ఈ ఆరోపణలు పట్టి బూటకమని తేలిపోయిందని వారు చెప్పారు.

నాగా తిరుగుబాటు దార్ల కాల్పులు

ఫలితంగా ఒక గ్రామస్తుని మరణం

ఇంఫాల్ (మణిపూర్), మే 26

ఇక్కడకు సుమారుగా 40 మైళ్ళ దూరంలో సుగ్నూ ప్రాంతంలో మణిపూర్ రైఫిల్స్ శిబిరానికి నాగా తిరుగుబాటుదార్లు నిన్న అంటించారు మణిపూర్ రైఫిల్స్ దళం మందలు అడ్డుతుండగా నాగా తిరుగుబాటు దార్లు కాల్పులు జరిపారు. మందలు అడ్డుకుతోడ్చుతున్న ఒక గ్రామస్తుడు ఈ కాల్పులకు మరణించాడు. మన వైపునకూడా తిరిగి ఎదురు కాల్పులు జరపడంతో నాగా తిరుగుబాటుదార్లు అడవుల్లోకి పారిపోయారు.

ఈ వార్త తెలియడంతోనే అదనపు సైన్యం హుటాహుటిగా ఆ ప్రదేశానికి చేరుకుంది

రాజస్థాన్ రాష్ట్ర మంత్రివర్గం విస్తరణ విషయమై రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా రాత్రోజే భారంలో కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్‌తో ఢిల్లీలో చర్చిస్తాడు.

తీన్‌మూర్తిభవన్‌లో జవహర్ జ్యోతి

న్యూఢిల్లీ, మే 26

గత సంవత్సరం నెహ్రూ జన్మదినోత్సవం సందర్భంగా దేశయాత్రప్రారంభించిన జవహర్ జ్యోతిని నిన్నలాంటిరోజులో నేడు శ్రీ త్రిశేఖరైన నెహ్రూ 18 సంవత్సరాలపాటు నివసించిన తీన్‌మూర్తిభవనానికి గొని వచ్చారు, దాని నక్కడ ఒక చెట్టుక్రింద ప్రతిష్ఠించారు.

బెంగాల వ్యవహారాల మంత్రి సర్దార్ స్వరణ్ సింగ్ ఆ జ్యోతిని నెహ్రూ స్మారక వస్తు ప్రదర్శనశాల యేర్పాటు చేయబడిన అతిథిగృహం ఆవరణలో స్వీకరించారు.

దీనికిపూర్వం 'జవహర్ జ్యోతి'ని ఢిల్లీ పురవీధులలో ఊరేగించారు. పూలతో అలంకరించిన ఒక జీప్‌లో జ్యోతిని వుంచారు.

ఢిల్లీ పొలిమేరల వద్ద ఢిల్లీ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ముస్తాక్ అహ్మద్ జ్యోతికి స్వాగతం చెప్పారు.

ఢిల్లీ పొలిమేరలనుంచి తీన్‌మూర్తి భవన వరకు జ్యోతిని ఊరేగించిన దారిపొడవునా, వేలాది స్త్రీలు, పురుషులు, బాల బాలికలు బారులుతీరి నిలబడి జవహర్ జ్యోతిని దర్శించారు.

జ్యోతి తీన్‌మూర్తి భవనం ప్రాంగణం ప్రవేశించే సమయంలో జ్యోతి వెనుక ఊరేగింపులో పాల్గొన్న వేలాది ప్రజలు "నెహ్రూ అమర రహే" అని. 'జవహర్ జ్యోతి శాశ్వతంగా వెలుగొందుగాక' అని దశదిశలు మార్మోగేటట్లు నినాదాలు చేశారు.

తీన్‌మూర్తి భవనం ఆవరణలో ఒక చెట్టుక్రింద జ్యోతిని ప్రతిష్ఠించిన తరువాత పీఠాధిపతులు మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ ప్రసంగిస్తూ దేశానికి స్వర్గీయ జవహర్‌లాల్ నెహ్రూ చేసిన అవస్మరణీయమైన సేవలగురించి వివరించారు. నెహ్రూ ఆదర్శాలను, ఆయన లక్ష్యించిన జాతీయ సమైక్యతను సాధించడానికి మనం యింకా యెంతో కృషి చేయవలసి వుందని. ఆయన వదలిపెట్టి వెళ్ళిన మహాకార్యాన్ని పూర్తి చేయవలసిన బాధ్యత మనపై గలదని శ్రీ స్వరణ్‌సింగ్ అన్నాడు.

పరిహద్దులో దురాక్రమణ ప్రమాదాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనవలసిందే. మన దేశాన్ని మనంమటుకుమైనదిగా, శక్తివంతమైనదిగా రూపొందించుకోవాలని అన్నాడు.

ఈ సందర్భంలో అఖిలభారత యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పురణ్‌సింగ్ ఆజాద్ ప్రసంగిస్తూ, జవహర్‌లాల్ నెహ్రూ ప్రారంభించిన మహా కార్యాలన్నింటిని పూర్తిచేయటానికి యువజనులు ప్రతిజ్ఞ గైకొన్నారని, వారు తమ ప్రతిజ్ఞను నిలబెట్టుకొనగలరని అన్నారు.

చీఫ్ జస్టిస్ కోర్టు ఎదుట నిరశనం

ప్రోసెస్ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షుని నిర్ణయం

హైద్రాబాద్, మే 28

తెలంగాణా ప్రోసెస్ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ మిరాజ్‌ఖుస్రో కోర్టులు తెరచిన వెనక ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఛీఫ్ జస్టిస్ కోర్టు ముందర నిరాహార వ్రతం ప్రారంభించారు.

ద్విసభ్య కమిటీ నూతన వేతన ప్రకారం 1968 నాటినుంచీ జీతాల బకాయిలను ఇస్తేందాకనీ, గ్రేడ్లు నిర్ణయించాలనీ అయన కోరుతున్నారు.

సభలు సమావేశాలు

కృష్ణాజిల్లా దివి తాలూకా కమ్యూనిస్టు సమితి. పెడ్డిపట్నంలో జనవరి దాడిపుటిపొంగల్ 29-5 65 శేదీ ఉదయం 9 గంటలకు జరుగుతుంది. రాష్ట్రసమితి కార్యదర్శి శ్రీ రాజేశ్వర రెడ్డి రాజకీయ నిర్మాణ నివేదికను యిస్తారు.

కనిగిరి తాలూకా కమ్యూనిస్టు సమితి సమావేశం కనిగిరిలో జూన్ నెల 1 వ తేదీ ఉదయం 9 గంటలకు జరుగుతుంది.

65-66 సంవత్సరం రాష్ట్రంలో జూనియర్ కళాశాలలను ప్రారంభించేందుకు 13 ప్రయివేటు సంస్థలకు కేరళ విశ్వవిద్యాలయం అనుమతి ఇచ్చింది.

ఆదిలాబాద్ జిల్లాలో తేదీ 5.6 అక్షంత్యయంలో 88 పోలీసు వివాస గృహాలు నిర్మిస్తామని సైమాడు రాష్ట్ర హోం మంత్రి అన్నాడు.

పాక్ ఆక్రమిత ప్రాంతాన్ని ఖాళీచేయాలి: శ్రీ ఎమ్. ఎన్. గోవిందన్ నాయర్ ప్రసంగం

అలెప్పీ, మే 25

భారత ప్రభుత్వం చైనా-పాకిస్తాన్ దేశాల పట్ల సామరస్యపూర్వకమైన వైఖరిని అవలంబించడంలేదని భారత కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి వర్ధ సభ్యులు పార్లమెంటుసభ్యులు శ్రీ యం. యన్. గోవిందనాయర్ అన్నారు.

గతరాత్రి ఇక్కడ జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ శ్రీ గోవిందనాయర్ చైనా పాకిస్తాన్ దురాక్రమణ విషయంలో తాను పోటీ కమ్యూనిస్టు పార్టీ నాయకుడు నంబూద్రిపాద్ అభిప్రాయంతోయేకీభవించనని. ప్రభుత్వమంగా దురాక్రమణదారులను ఆక్రమిత ప్రాంతాల నుండి గెంటివేయాలని అతడువాతనే. అవసరమైన సంప్రతింపులు జరపాలని అన్నారు.

తమ స్వాతంత్ర్య పరిరక్షణ కోసం క్యూబా, ఇండోనేషియా, ఐక్యఅరబ్ రిపబ్లిక్ దేశాలు అవలంబించిన దర్యాలను భారత దేశం మెందుకు అవలంబించడం లేదని శ్రీ నాయర్ ప్రశ్నించారు.

వలసి వుందని. అయిన వదలిపెట్టి వెళ్ళిన మహాకార్యాన్ని పూర్తి చేయవలసిన బాధ్యత మనపై గలదని శ్రీ స్వరణ్‌సింగ్ అన్నాడు.

పరిహద్దులో దురాక్రమణ ప్రమాదాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనవలసిందే. మన దేశాన్ని మనంమటుకుమైనదిగా, శక్తివంతమైనదిగా రూపొందించుకోవాలని అన్నాడు.

ఈ సందర్భంలో అఖిలభారత యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పురణ్‌సింగ్ ఆజాద్ ప్రసంగిస్తూ, జవహర్‌లాల్ నెహ్రూ ప్రారంభించిన మహా కార్యాలన్నింటిని పూర్తిచేయటానికి యువజనులు ప్రతిజ్ఞ గైకొన్నారని, వారు తమ ప్రతిజ్ఞను నిలబెట్టుకొనగలరని అన్నారు.

గ్రామాధికార్ల కోర్కెల ఆమోదానికి ప్రభుత్వ విముఖత

హైద్రాబాద్, మే 27

మంత్రివర్గ ఉపసంఘం గ్రామాధికార్లతో చర్చలు జరిపిన అనంతరం చేసిన సిఫార్సులను తప్పకే అదనపు సౌకర్యాలను గ్రామాధికార్లకు ఇవ్వటానికి వీలులేదని ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం నేడు సమావేశమై నిర్ణయించింది. మంత్రివర్గ ఉపసంఘం చేసిన సిఫార్సులను మంత్రివర్గం ఆమోదించింది. గ్రామాల పునర్వ్యవస్థీకరణ నివేదికపై ఉన్నిదన్ కమిటీ చేసిన సిఫార్సులను అమలుపరచకూడదని మంత్రివర్గ ఉపసంఘం తీర్మానించింది.

గ్రామాధికార్లను తగ్గించడం జరగకపోతే హామీని ఉపసంఘం ఇచ్చింది. గత అక్టోబరు మాసం నుండి కాంట్రాక్టు సహాయం క్రింద గ్రామోద్యోగులందరికి రు 3 లు యివ్వాలని ఈ సంఘం నిర్ణయించింది. ప్రస్తుత గ్రామోద్యోగుల సంఖ్యానికి, దగ్గర బందువులకు గ్రామోద్యోగాలను ఇవ్వడంలో ప్రాధాన్యత కల్గిస్తూ మరిపాయిదా నిబంధనలను తయారు చేసేందుకు రివిన్యూబోర్డు ఆలోచిస్తున్నదని ఉపసంఘం తెలియజేసింది. గ్రామోద్యోగాల వారసత్వ విషయంపై సుప్రీంకోర్టు తీర్పునకు భంగంకల్గకుండా ఈ నిబంధనలు తయారు చేయబడతాయని మంత్రి ఉప సంఘం పేర్కొన్నది.

రివిన్యూమంత్రికి, రివిన్యూ బోర్డుకు సంబంధించిన గ్రామాధికార్ల రాజీనామాలు పరిగణన లోనికి తీసుకోలేం జరగదని. ఆర్.డి.వో.కు సంపిన రాజీనామా విషయమై పరిశీలించడం జరుగుతుందని మంత్రివర్గం తెల్పింది.

రాయలసీమప్రాంతంనుండి మొత్తం 1788 మంది గ్రామాధికార్లు తమ రాజీనామాపత్రాలను పంపారు. కర్నూలుజిల్లాకు చెందిన 1130 మంది, అనంతపూర్ జిల్లాకు చెందిన 630 మంది, కడపజిల్లాకు చెందిన 28 మంది గ్రామాధికార్లు రాజీనామాలను పెట్టారు.

రెడ్డి రాజకీయ నిర్మాణ నివేదికను యిస్తాం.

• • •

కనిగిరి తాలూకా కమ్యూనిస్టు సమితి సమావేశం కనిగిరిలో జూన్ నెల 1 వ తేదీ ఉదయం 9 గంటలకు జరుగుతుంది.

వచ్చే పదేండ్లలో 50 నూలు మిల్లుల యేర్పాటు: ప్రణాళికా సంఘం సమ్మతి

న్యూఢిల్లీ, మే 26

వచ్చే నాలుగవ, ఐదవ పంచవర్ష ప్రణాళికల కాలంలో ప్రభుత్వ సహకార రంగాలలో కలిసి మొత్తం 50 నూలు మిల్లులను యేర్పాటు చేయాలని కేంద్ర వాణిజ్య మంత్రిత్వశాఖ చేసిన సూచనను ప్రణాళికా సంఘం ఆమోదించినట్లు నే ద

న్యూఢిల్లీ, మే 26

భారత జపాన్ ఉభయ దేశాల మధ్య టివర్తనను ప్రోత్సహిస్తాను. కాస్మోపాలిటన్ దృక్పథాలను మార్చివేయగలవి. భారత ప్రధాని శ్రీ శాస్త్రి జపాన్ పత్రికా సంపాదకున కిచ్చిన ఇంటర్వ్యూలో తెలిపాడు. జపాన్‌లో మనకున్న సత్సంబంధాలను దృఢతరం చేసుకోవాలని ఉద్దాటించాడు.

అపీసుకు, ఇంటికి ముఖ్యావసరమైనది

"నాప్కిన్ గమ్"

వ్యాపారవివరాలకు, డిస్ట్రిబ్యూటర్ కైట్సుకి నేషనల్ ప్రోడక్ట్సు సిండికేట్, మద్రాసు—21.

SWASTIK



కోరింత దగ్గు అనే కక్కాయ దగ్గుకు

స్థానికవారి కొంగ మార్కు మందు ప్రాణదానమిచ్చును. పిల్లలకు సంభవించు కోరింత దగ్గుకు నిరపాయకరమైన మందు. 8 అమావాస్యలు పోవలయునని చెప్పుచు వచ్చు. 8 రోజులలో తప్పక గుణమిచ్చును ఆంధ్రలో అన్ని మందుల షాపులలో దొరకును.

జి. ఎస్. స్టియర్స్ & కో., మద్రాసు-1.

ఆంధ్రప్రదేశ్‌కు సోలెక్టివ్ డిస్ట్రిబ్యూటర్లు సిటీ ఫార్మాడిస్ట్రిబ్యూటర్సు, రాంగోపాల్ వీధి, విజయవాడ-1.

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి.

కొండరు నోటీసు

ప్రభుత్వపు గిడ్డంగులలోని వంట చెరకు తిరుమల హిల్స్‌లోని వంట చెరకు డిపోకు లారీలద్వారాగాని, ఎండ్లద్వారా గాని తోలి తూకమువేసి, కువ్వేసి అప్పగించుటకు సీలు వేసిన కొండర్లు, టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి వారికి 7-6-65 తేదీ సాయంత్రం 5 గంటలలోపు చేరునట్లు కోరబడుచున్నవి. కొండరుదార్లు ఎర్నెస్టు మనీ డిపాజిట్‌గా రు 5,000/- లకు (అయిదువేల రూపాయలు మాత్రం) సేవింగ్స్ బ్యాంక్ చలానా, జతపరచి సమర్పించవలయును. టెండర్ ఫారం రేటు కూడ తెలియపర్చవలయును.

(సం) బి. నరసింహారావు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

3వ శతాబ్ది నాటి వెండి నాణాలు

బెంగుళూరులో బయల్పడిన వైనం

బెంగుళూరు, మే 26

హిందూస్థాన్ విమానాశ్రయానికి కొత్తదారి తవ్వుతు డగ రోమనుదేశపు పుట్టకుండలను బోలివున్న ఒక కుండలో 150 వెండి నాణాలు దొరుకగుట లోపున బయల్పడ్డాయి. ఈ నాణాలను ఇరవు వని వాళ్ళనుంచి పోలీసులు స్వాధీనపర్చుకొన్నారు.

ఇవి మూడవ శతాబ్దపు పూర్వపువని పరిశీలకులు భావిస్తున్నారు. ఈ నాణాలపైన అగస్టస్ సీజర్ బొమ్మ ముద్రింపబడి ది. ఈ నాణాలను పురాతత్వశాఖ వారికి వంపించారు.

కేంద్రోద్యోగుల సంయుక్త సమాలోచన యంత్రాంగం

ఎర్నాకులం, మే 26

కేంద్రప్రభుత్వోద్యోగుల సంఘాల కనెర్డు రేవన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ శె. శి. బోస్ నేడిక్కడ పత్రికా విలేకరులతో ప్రసంగిస్తూ, కన్ఫెడరేషన్ ప్రతినిధులనూ, హోం మంత్రికి జరిగిన చర్చలలో సంయుక్త సమాలోచన యంత్రాంగాన్ని ఏర్పరచే విషయపై ఇంతవరకున్న అభిప్రాయ భేదాలు తొలగాయి అన్నారు.

సమ్మెచేసే హక్కును బహిరంగా వాడుకొనాలనీ, ఇంకా ఇతర ఏర్పాటులూ, విధానాలూ ఏర్పరచాలనీ, అప్పుడే సమాలోచన యంత్రాంగాన్ని ఏర్పరచడం జరుగుతుందని ప్రభుత్వం అన్నదనీ, ఇప్పుడు తిన్నవి ప్రాయాలు చాలవరకు పర్దుతున్నాయి గనక ప్రైవేటురంగంలోవున్న మాదిరిగానే కేంద్ర ప్రభుత్వోద్యోగులుకూడ తమ తగవులను తెలుపుకొనేటందుకు సంయుక్త సమాలోచన యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సంసిద్ధం కావలసియుండున్నదనీ అయన అన్నారు.

ఈ యంత్రాంగం పని ప్రారంభించాక పరిశీలించిమాన పద్ధతంతో యూనియనులు మూడేళ్ళపాటు సమ్మెలు చేయకుండా నెట్టుకొనేటందుకు ప్రయత్నించగలవని హామీ పలికారు. సంయుక్త సమాలోచనాయంత్రాంగం పని సాగిస్తూంటే సమ్మెల అవసరంవుండదని శ్రీ శె. శి. బోస్ అన్నారు.

భారత దేశానికి పశ్చిమ జర్మనీ రుణం

న్యూఢిల్లీ, మే 26

రూర్కెలా కర్మాగారానికిచ్చిన అప్పుకుగాను 1965-66 లో చెల్లింపవలసిన వాయిదాను చెల్లించేటందుకు 94.6 మిలియన్ల జర్మను మార్కులను (11 కోట్ల 14 లక్షల రూపాయలు) రుణంగా యిచ్చే ఒప్పందంమీద నేడు ఫ్రాంక్‌ఫర్టులో సంతకాలు జరిగేయి.

పశ్చిమ జర్మనీలో భారత రాయబారి శ్రీ ఎస్. కె. పెర్కీ భారతదేశానికి సహాయకరుణాలు ఇచ్చే ఫ్రాంక్‌ఫర్ట్ బ్యాంకుతో ఈ వాడందిరికైపై సంతకం పెట్టారు.

శ్రీ కూరాకుల రంగయ్యగారి మృతి

విసుకొండ, మే 26

గుంటూరుజిల్లా విసుకొండలో శ్రీ కూరాకుల రంగయ్యగారు శేవర్ వ్యాధితో 2నెలలుగా బాధపడి 23 వ తేదీన మరణించినారు. వీరు 1946 నుంచి కమ్యూనిస్టుపార్టీ సభ్యులుగానూ, టౌన్ కమిటీ సభ్యులుగానూ వున్నారు. వీరికుటుంబీకులకు సానుభూతితో ఎర్రజెండా పార్టీ వారు సంతాపం తెలిపారు.

విద్యుచ్ఛక్తి షాకుతో యువకుని మృతి

ఒంగోలు, మే 25

గుంటూరుజిల్లా ఒంగోలు ప్రకాశంరోడ్డులోని రెడిమేడ్ షాపులో గుడ్డలు కుట్టుకొన్నాడు. నిమిత్తం వెళ్ళిన దండూరి వెంకటేశ్వర్లు 26 విద్యుచ్ఛక్తి ప్రసారాన్ని వట్టుకొని ప్రయత్నిస్తూ కాస్త్రాలో వుమ్మివేయబోయాడు. ప్రమాదంలో ప్రవహిస్తూన్న విద్యుత్ అతనిని లాగివేసింది. ప్రక్కన వున్నవారు వెంటనే ఒక కొయ్య వంకపెట్టి అతనిని బలవంతంగా ప్రక్కకు తోసివేయగా క్రిందపడి వెంటనే మరణించాడు.

అంతకుముందే ఆ స్తంభంలో విద్యుచ్ఛక్తి ప్రవహిస్తూన్నదని అధికారులు రిపోర్టుమీటు పంపిన ఎన్ని హెచ్చరికలు చేసినా వినకపోయినట్లు తెలిసింది.

జపాన్ జాలర్ల విడుదలకు రష్యా ప్రభుత్వ నిర్ణయం

మాస్కో, మే 26

సోవియట్ తీరజలాలలో అరెస్టు చేసిన జపాన్ జాలరులు నందరినీ త్వరలో విడుదల చేయడానికి రష్యా ప్రభుత్వం నిర్ణయించింది.

నేటి మధ్యాహ్నం ఈ విషయమై సంబంధించిన జపాన్ రాయబారి సిమోడాను దూర ప్రాచ్య వ్యవహారాల విభాగం అధికారి ఈ నిర్ణయాన్ని తెలిపారు.

మే 16 వ తేదీన జపాన్ వ్యవసాయోత్పత్తి కొసిగిన్‌ను కలుసుకున్న సందర్భంలో ఈ అరెస్టుల సమస్యను అయన దృష్టికి తెచ్చారు.

ఈ విషయాన్ని సానుభూతితో పరిశీలిస్తామని కొసిగిన్ అయనకు హామీ యిచ్చారు.

అరబ్ రాజ్యాధినేతల సభ ప్రారంభం

కైరో, మే 26

అరబ్ రాజ్యాధినేతల శిఖరాగ్ర సమావేశం నేడుయనూ 11 గంటల తర్వాత యిక్కడ ప్రారంభమయింది. ట్యూనీషియా ఈ సమావేశానికి హాజరు కాలేదు

అరబ్‌లీగ్ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ అలీమ్ హుస్సేనా సమావేశాన్ని ప్రారంభిస్తూ ఈ సమావేశం ముగ్గురు అత్యంత ముఖ్యమైనవన్నారని అన్నారు. రాజకీయ, సైనిక ఆర్థిక రంగాలలో అరబ్ రాజ్యాధినేతల నిర్ణయాలను మరింత కట్టుదిట్టంగా అమలు జరిపేందుకు అవసరమయిన నిర్ణయాలు ఈ సమావేశంలో జరగాలని చెప్పారు.

అరబ్ రాజ్యాధినేతలు రూపొందించిన పత్రకం ప్రపంచ పరిస్థితులను గురించి కాగా ఆలోచించిన తర్వాత రూపొందించినట్టిదని అన్నారు.

పాలస్తీనాను సామ్రాజ్యవాదం దాసుండి రక్షించడం ఆ పత్రకం లక్ష్యమని తెలిపారు.

జోర్డాన్ నదీజలాలపై అరబ్ రాజ్యాల హక్కును కాపాడుకోవడం మరో లక్ష్యమని తెలిపారు.

దేశరక్షణ మన ప్రథమ కర్తవ్యం

బ్యాంకు ఉద్యోగుల వార్షికోత్సవంలో శ్రీ దీక్షిత్ ప్రసంగం

హైదరాబాద్, మే 25

ఆంధ్రప్రదేశ్ బ్యాంకు ఉద్యోగుల 8 వ వార్షికోత్సవ సభకు ఆహ్వానం పంపు అధ్యక్షులు శ్రీ దీక్షిత్ ప్రతినిధులను ఆహ్వానిస్తూ, ఈ మహాసభ, భారత దేశం క్లిష్టపరిస్థితుల్లో వున్నప్పుడు జరుపుకుంటున్నామని, చైనా పాకిస్తాన్ దేశాలు అవిశ్రాంతకూటమిగా ఏర్పడి భారత ప్రాదేశిక సమైక్యతకు, స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు భంగం కలుగుచేస్తున్నాయని అన్నారు. ఇటువంటి దురాక్రమణదారులను సమైక్యతతో ఎదుర్కొనడం ప్రథమ కర్తవ్యం అని శ్రీ దీక్షిత్ అన్నారు.

దురాక్రమణ దారులైన యిరుగు పొరుగు వారిని ప్రభుత్వం ఎదుర్కొంటూంటే సామాన్య మానవుడు చుక్కలంటే ధరలను ఎదుర్కొనవలసి వచ్చిందని అయన అన్నారు. జీవన వ్యయ సూచి, బ్యాంకు వుద్యోగులకు సంబంధమున్నదని. అయితే దీనిని తయారు చేయడంలో చాలా పొరపాట్లున్నాయని ధరలు పెరుగుతున్నాయన్న విషయాన్ని గమనించి, వీటిని అదుపులో పెట్టవలసిన అవసరం వుందనీ అయన అన్నారు.

1964 జూలైలో నిబంధనావళి ప్రకారం పనిచేస్తామని ఉద్యమాన్ని ప్రారంభించిన అఖిల భారత జాతీయ బ్యాంకు వుద్యోగుల సంస్థతో మనం ప్రత్యక్ష సంప్రదింపులు యేర్పాటు చేసుకున్నపుడు మనం బ్యాంకు పరిశ్రమలో శాంతియుతంగా పరిష్కరించుకోగలమని గుర్తించడం జరిగిందని అయనఅన్నారు.

బొంబాయి బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు డా. ఏ. ఎ. కొఠారి గుండెజబ్బువల్ల మరణించారు.

సభలు సమావేశాలు

29-5-65 వ తేదీ మ॥ 2 గం॥ సుందరేశ్వరావు చెరువు బజారు సాగుదార్ల మహాసభ రేగుంటపాడులో జరుగుతుంది. జానపదకళాకారుడు శ్రీ వర్ధ పెమయ్యగారు పాల్గొంటారు.

* * *

1-6-65 వ తేదీ మ॥ 2 గంటలకు పెనాల్టీల రద్దుకొరకు కోవూరులో జరిగే సభ అపీసరు వద్దకు రాయబారం జరుగుతుంది.

కరాచీలో పాక రక్షక దళాలకు శిక్షణ

కరాచీ, మే 26

పట్టణ కమిటీలు, యూనియన్ కౌన్సిళ్ళు అధ్యక్షుల సహకారంతో కరాచీలోను, పరిసర గ్రామాల గ్రామాల్లోనూ పౌర రక్షణ దళాలకు శిక్షణ ఇవ్వటానికి నిర్ణయించారు.

నిన్న ఇక్కడ యూనియన్ కౌన్సిళ్ళు పట్టణ కమిటీల సమావేశమై ఈ నిర్ణయానికి వచ్చాయి.

మిజో తిరుగుబాటు నాయకుని పట్టివేత

షిల్లాంగ్, మే 25

కరుడుగట్టిన నమీలోలో భారత-పాకిస్తాన్ సరిహద్దులను దాటి తూర్పు పాకిస్తాన్‌లో ప్రవేశించిన మిజో తిరుగుబాటు దారుడి కార్యదర్శి అతని దగ్గర నుండి 1500 డబ్బు అనేక రహస్యపత్రాలు స్వాధీనమయ్యాయి.

అగ్ని ప్రమాదంలో అయిదుగురి మరణం

హైదరాబాద్, మే 26

నిన్న కర్నూలుజిల్లా పలుకుదొడ్డి గ్రామంలో అగ్ని ప్రమాదంలో నలుగురు గుడిసెలోపలి వారిలో వున్న అయిదుగురు చచ్చిపోయారు.

దగ్ధమైన గుడిసెలో రోగంతో వున్న ఒక కుటుంబం మూగ్గురు పిల్లలు వంటివిల్లు వున్నారు.

భీకర వాతంతో అగ్ని ప్రమాదం

పోలవరం, మే 26

నిన్న సాయంకాలం పెద్ద గాలివానతో పోలవరం నమీకంలో ఒక అగ్నిప్రమాదం జరిగింది. ఒక గడ్డివాము దూరంలోకి కాలిపోయాడు. కుటుంబం కొట్టంలో కట్టివేసిన గేదె మట్టిలో కాలిపోయింది.

భారత్ దురాక్రమణ దారులను సహించదు

శ్రీ రామకిషన్ ప్రసంగం

కలకత్తా, మే 25

భారత దేశం పాకిస్తాన్ దురాక్రమణను సహించబోదని, పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ రామకిషన్ నేడిక్కడ అన్నారు. భారత విప్లవ కారుడు కీ॥ శే॥ శ్రీ రవ బిహారీబోస్ 18 వ జయంత్యుత్సవ సందర్భంలో ప్రసంగిస్తూ శ్రీ రామకిషన్ భారత దేశం వివాదాలను శాంతియుతంగా పరిష్కరించు కోవాలన్న విధానాన్ని ఆమోదించినదని, అయితే తన గౌరవ మర్యాదలకు భంగం వచ్చిన పరిస్థితుల్లో దురాక్రమణ దారులతో పోరాడడానికి సంసిద్ధమని అయన అన్నారు. యుద్ధం చెడ్డదేనని, అయితే ఒక జాతి అవమానాలను సహించడం మరీ దుర్భరం అని అయన అన్నారు.

అతిత కాస్మెటిక్స్

కొలిలో ఒకటి మనవన తాదాదనాల నమ్మకాన్ని మని పెంపొందిస్తూ జీవితి చెప్పుచున్నది

అందాన్ని తీర్చిదిద్ది ఆకర్షణీయంగా పరిశుభ్రంగా నవజీవనిలా ఉంచే విశిష్ట గుణాలు కల ఈ అతిత కాస్మెటిక్సును వాడుతున్నానని నేను గర్వంగా చెప్పగలను".

Sowda Janaki

స్టార్, స్టాన్‌స్ట్రీట్ & కం. లిమిటెడ్, కలకత్తా 14

స్టార్, స్టాన్‌స్ట్రీట్ & కం. లిమిటెడ్, విజయవాడ, హైదరాబాద్.
డిస్ట్రిబ్యూటర్లు గుప్తా ఫార్మా డిస్ట్రిబ్యూటర్సు విజయవాడ - 2.
మార్వా ఇంప్రెస్ & ఏజెన్సీస్, కాకినాడ. మురాద్ మెడికల్ హాల్, హైదరాబాద్.

పత్రికాధిపతి, విజ్ఞానసమితి తరపున ఎడిటర్, ప్రింటర్ అండ్ పబ్లిషర్ కాట్రగడ్డ రాజగోపాలరావు, స్వతంత్ర ఆంధ్ర ప్రింటర్స్ విజయవాడలో ప్రధాన కార్యాలయంలో ఎడిటర్లు నిర్వహించబడుతూ ప్రచురించబడుతుంది.